


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 30 మార్చి 2022 సంపుటి: 03 సంచిక: 199 పేజీలు: 4 వెల: రూ 3-00


# సాగునీటి ప్రాజెక్టులపై సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి: ఇరిగేషన్ ప్రాజెక్టులపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. పోలవరం సహా ప్రాధాన్యతలుగా నిర్ణయించుకున్న ప్రాజెక్టులపై సీఎం సమీక్షించారు. ప్రాజెక్టుల వారీగా ఇప్పటివరకూ జరిగిన పనులు, భవిష్యత్తులో పూర్తిచేయాల్సిన పనులపైనా అధికారులతో సీఎం విస్తృత సమీక్ష చేపట్టారు. ప్రాజెక్టుల వారీగా లక్ష్యాలను సీఎం నిర్దేశించారు. అనుకున్న గడువులోగా పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు.పోలవరంలో దిగువ కాఫర్ డ్యాం, ఈసీఆర్ఎఫ్‌డ్యాంలకు సంబంధించిన పలు అంశాలపై సమావేశంలో చర్చడౌన్ స్ట్రీం కాఫర్ డ్యాంకు సంబంధించి అన్ని డిజైన్లూ వచ్చాయని, జులై 31 కల్లా పని పూర్తవుతుందని తెలిపిన అధికారులుఈసీఆర్ఎఫ్ డ్యాంకు సంబంధించి డిజైన్లు కూడా త్వరలో ఖరారవుతాయని తెలిపిన సీఎంవీలైనంత త్వరగా డిజైన్లు తెప్పించుకోవాలన్న సీఎంవెంటపడి మరీ పనులు చేయించుకోవాలన్న సీఎంఆర్ అండ్ ఆర్‌పైన ప్రత్యేక దృష్టిపెట్టామన్న అధికారులుప్రాధాన్యతా క్రమంలో కుటుంబాలను తరలిస్తున్నామన్న అధికారులుమొదటి ప్రాధాన్యత కింద తరలించాలనుకున్న వారిని ఆగస్టుకల్లా తరలించేలా తగిన చర్యలు తీసుకుంటున్నామన్న అధికారులుమొదటగా ప్రాధాన్యతగా నిర్దేశించుకున్న 20946 కుటుంబాల్లో ఇప్పటికే 7962 మందిని తరలించామన్న అధికారులు.3228 మంది ఓటీఎస్ కు దరఖాస్తు చేసుకున్నారని, మిగిలిన 9756 మందిని తరలించాలన్న అధికారులు.వీరిని త్వరగా పునరావాసం కల్పించాలన్న సీఎం. డీబీటీ పద్ధతుల్లో ఆర్ అండ్ ఆర్ కింద ప్యాకేజీలు చెల్లించాలన్న సీఎం. నెల్లూరు బ్యారేజీ, సంగం బ్యారేజీ, అవుకు టన్నెల్?2, పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్ వర్క్స్, పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్ 1 నుంచి నీటి విడుదల, ఇదే ప్రాజెక్టులో టన్నెల్?2 పనులు, వంశధార?నాగావళి అనుసంధానం, వంశధార స్టేజ్ ?2లో ఫేజ్?2 పనులపైనా సీఎం సమీక్షనెల్లూరు బ్యారేజీ పనులు పూర్తిచేసి మే 15 నాటికి ప్రారంభోత్సవానికి సిద్ధంచేస్తున్నామన్న అధికారులుసంగం బ్యారేజీ పనులు కూడా దాదాపుగా పూర్తి కావొచ్చాయన్న అధికారులు. మే 15 నాటికి పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తామన్న అధికారులుసంగం బ్యారేజికి మేకపాటి గౌతమ్ రెడ్డి సంగం బ్యారేజిగా నోటిఫై చేయాలని ఆదేశించిన సీఎంఅవుకు టన్నెల్?2లో మిగిలిపోయిన పనులు కేవలం 77.5 మీటర్లు, ఈసీజన్‌లో పనులు పూర్తిచేస్తామన్న అధికారులు120 రోజుల్లో పనులు పూర్తిచేసేలా ప్రణాళిక వేశామన్న అధికారులు.లైనింగ్ సహా ఆగస్టుకల్లా పనులు పూర్తయ్యేలా అన్నిరకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం ఆదేశాలుపూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి టన్నెల్?2 పనులపై సీఎం సమీక్షనెలకు 400 మీటర్ల మేర పనులు చేస్తున్నామన్న అధికారులుఇది మరింతగా పెంచి 500 మీటర్ల వరకూ టన్నెల్ తవ్వకం పనులు చేస్తామన్న అధికారులు. టన్నెల్ 1 ద్వారా సెప్టెంబర్ నెలలో నీటి సరఫరా ప్రారంభోత్సవానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించిన సీఎం2023 నాటికి టన్నెల్ ?2 సహా అన్నిరకాల పనులు పూర్తిచేసి.. రెండు టన్నెళ్ల ద్వారా నీళ్లు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామన్న అధికారులువంశధార ? నాగావళి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్న అధికారులుఅక్టోబరు నాటికి పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలన్న సీఎంవెలగొండ ప్రాజెక్టు కింద ఉదయగిరి, బద్వేలు ప్రాంతాలకు నీటిని అందించడానికి టెండర్లు పిలవాలని సీఎం ఆదేశంవంశధార నదిపై గొట్టా బ్యారేజి వద్ద నీటిని లిఫ్ట్ చేసి హిరమండలం రిజర్వాయర్‌లోకి పంపింగ్‌కు సంబంధించిన ప్రణాళికలు రూపొందిచాలని ఆదేశంవంశధారపై నేరడి వద్ద బ్యారేజీకి సన్నాహాలపైనా సీఎం సమీక్ష. ప్రాజెక్టు నిర్మాణ వ్యయం దాదాపుగా ఏపీనే భరిస్తోందని, బ్యారేజీ నిర్మాణం చేస్తే ఒడిశాకూడా సగం నీటిని వాడుకునే అవకాశం ఉందన్న సీఎం. ఇరు రాష్ట్రాలకూ ఇది ప్రయోజనకరమన్న సీఎం. వీలైనంత త్వరగా నేరడి పనులు ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్న సీఎం. ఉత్తరాంధ్రలోని నాలుగు ప్రాజెక్టు పనులపైనా సీఎం సమీక్షతోటపల్లి బ్యారేజీ, గజపతినగరం బ్రాంచి కెనాల్, తారరామ తీర్థసాగర్, మహేంద్ర తనయ ఆఫ్‌షోర్ ప్రాజెక్టుపైనా సీఎం

సమీక్ష.తోటపల్లి ప్రాజెక్టు కింద అన్ని పనులనూ వీలైనంత త్వరగా పూర్తిచేయాలని సీఎం ఆదేశాలు. గజపతినగరం బ్రాంచ్ కెనాల్ కింద పనులనూ వేగవంతం చేయాలన్న సీఎం.ఆర్థిక శాఖ అనుమతులు తీసుకుని టెండర్లు పిలవాలని ఆదేశంతారకరామ తీర్థసాగర్‌లో రిజర్వాయర్ పనులు పూర్తికావొచ్చాయన్న అధికారులు. మిగిలిన పనులు వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశాలుసారిపల్లి గ్రామంలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వాలని ఆదేశాలుటన్నెల్ సహా ఇతర పనులూ కొనసాగుతున్నాయన్న అధికారులుమహేంద్ర తనయ ప్రాజెక్టు పనులపైనా సీఎం సమీక్షప్రాజెక్టును పూర్తిచేయడానికి తదేక దృష్టిపెట్టాలన్న సీఎంఆర్థిక శాఖ అనుమతులు తీసుకుని టెండర్లు పిలవాలని ఆదేశంఉత్తరాంధ్ర సుజల స్రవంతిపైనా దృష్టిపెట్టాలన్న సీఎంమెయిన్ కెనాల్‌ను శ్రీకాకుళం వరకూ తీసుకెళ్లాలన్న సీఎందీనికి సంబంధించిన భూ సేకరణ తదితర అంశాలపై దృష్టిపెట్టాలన్న సీఎంసమీక్షా సమావేశానికి జలవనరుల శాఖ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, చీఫ్ సెక్రటరీ డాక్టర్ సమీర్ శర్మ, జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, ఈఎన్‌సీ నారాయణ రెడ్డి, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ చెరుకూరి శ్రీధర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# పేదల సాధికారత కోసం బీజేపీ కృషి : మోదీ



న్యూఢిల్లీ : పేదలు సాధికారులైతే, పేదరికంపై పోరాడే ధైర్యం వారికి వస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఓ నిజాయితీగల ప్రభుత్వ కృషికి సాధికారులైన పేదల కృషి తోడైతే, పేదరికం మటుమాయం అవుతుందన్నారు. మధ్య ప్రదేశ్‌లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద 5.21 లక్షల ఇళ్ళను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన ప్రారంభించారు. పేదరిక నిర్మూలన గురించి కొన్ని రాజకీయ పార్టీలు చాలా నినాదాలు ఇచ్చాయని, అయితే పేదలను సాధికారులుగా చేయడానికి చేయవలసినంత కృషి చేయలేదని మోదీ చెప్పారు. పేదలు సాధికారులైతే పేదరికంతో పోరాడటానికి వారికి ధైర్యం వస్తుందని తెలిపారు. నిజాయితీగల ప్రభుత్వం చేస్తున్న కృషికి, సాధికారులైన పేదల కృషి తోడైతే, పేదరికం మటుమాయం అవుతుందని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమైనా, రాష్ట్రాల్లోని బీజేపీ ప్రభుత్వాలైనా 'అందరితో కలిసి, అందరి అభివృద్ధి' అనే నినాదంతో పని చేస్తున్నాయని చెప్పారు. పేదల సాధికారత కోసం బీజేపీ ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని చెప్పారు. గతంలో పని చేసిన బీజేపీయేతర ప్రభుత్వాలు పేదలకోసం సరిపడినన్ని ఇళ్లను నిర్మించలేదన్నారు. తాను ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడానికి పూర్వం ఉన్న ప్రభుత్వం పేదల కోసం కేవలం కొన్ని లక్షల ఇళ్లను మాత్రమే నిర్మించిందన్నారు. తమ ప్రభుత్వం పేదల కోసం 2.5 కోట్ల ఇళ్ళను నిర్మంచినట్లు తెలిపారు. వీటిలో రెండు కోట్ల ఇళ్ళను గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించామన్నారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో సైతం ఈ పనుల వేగం తగ్గలేదన్నారు. చాలా మంది మహిళలకు ఇళ్ళపై యాజమాన్య హక్కులు కల్పించినట్లు తెలిపారు. దీనివల్ల కుటుంబాల్లో ఇతర ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో మహిళల భాగస్వామ్యం మరింత పటిష్టమైందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా పెద్ద విశ్వవిద్యాలయాల్లో ఇది కేస్ స్టడీకి సంబంధించిన విషయమని తెలిపారు.

# ఏపీలో 12 సాగరమాల ప్రాజెక్టులు: కేంద్రమంత్రి శర్బానంద సోనోవాల్



న్యూఢిల్లీ: సాగరమాల పథకం కింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విశాఖపట్నం పోర్టు ట్రస్టు చేసిన 12 ప్రాజెక్ట్ ప్రతిపాదనలను చేపట్టినట్లు కేంద్ర పోర్టులు, షిప్పింగ్ శాఖ మంత్రి శర్బానంద్ సోనోవాల్ తెలిపారు. రాజ్యసభలో మంగళవారం ఎంపీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబుగా ఆయన ఈ విషయం వెల్లడించారు. సాగరమాల పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.412 కోట్లు కేటాయించినట్లు మంత్రి చెప్పారు. ఈ నిధులను సాగరమాల ప్రాజెక్టులు చేపట్టే మేజర్ పోర్టులు, నాన్-మేజర్ పోర్టులు, రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్ర మారిటైమ్ బోర్డులు ఇతర ప్రభుత్వ సంస్థలకు ఆర్థిక సాయం కింద కేటాయించడం జరుగుతుందని చెప్పారు. ప్రాజెక్ట్ పురోగతిని బట్టి మూడు విడతలుగా నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో సాగరమాల పథకం కింద చేపట్టిన ప్రాజెక్టులలో ఇప్పటి వరకు అయిదు ప్రాజెక్టులు పూర్తయినట్లు మంత్రి వెల్లడించారు. విజయవాడ భవానీ ద్వీపంలో పాసింజర్ జెట్టీ నిర్మాణ పనులు, నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు, కోస్తా జిల్లాల స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ రెండో దశ పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. కాకినాడ యాంకరేజ్ పోర్ట్‌లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, కాకినాడలో ప్రస్తుతం ఉన్న జెట్టీని మెరుగుపరచి సీ ప్లేన్ జెట్టీ అభివృద్ధి చేయడం, భీమునిపట్నంలో పాసింజర్ జెట్టీ నిర్మాణం, కళింగపట్నంలో పాసింజర్ జెట్టీ నిర్మాణం పనులను ఆయా నిర్మాణ సంస్థలకు అప్పగించామని రెండేళ్లలోగా పూర్తవుతాయని మంత్రి చెప్పారు.

# 'అది తెలిసే.. మళ్లీ ఎన్టీఆర్ నామజపం'


## మంత్రి కొడాలి నాని

అమరావతి: ఎన్టీఆర్ చావుకు కారణమైన దుర్మార్గుడు చంద్రబాబు అంటూ మంత్రి కొడాలి నాని నిప్పులు చెరిగారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఎన్టీఆర్ బొమ్మ పెట్టుకుని మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్టీఆర్‌ను చెప్పులతో కొట్టించిన ఘనత చంద్రబాబుది. చంద్రబాబుకు ఎన్టీఆర్‌పై ఎలాంటి ప్రేమలేదు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ చిత్తు చిత్తుగా ఓడిపోతుందని తెలిసి.. మళ్లీ ఎన్టీఆర్ నామజపం చేస్తున్నారు. ఎన్టీఆర్ మోసం చేసిన వీళ్లను ఏమన్నాలి?. ఎన్టీఆర్ పేరెత్తే అర్హత వీళ్లకు లేదని" కొడాలి నాని ధ్వజమెత్తారు.



# జిల్లాల విభజనపై ఎటూ తేల్చుకోలేకపోతున్న ఏపీ ప్రభుత్వం

అమరావతి: రాష్ట్రంలో జిల్లాల విభజనపై ఏపీ ప్రభుత్వం ఎటూ తేల్చుకోలేకపోతున్నది. కడప జిల్లాలోని రాజంపేట చిక్కుముడి వీడడం లేదు. ఇక్కడ ప్రభుత్వానికి సొంత పార్టీ నేతలు తలనొప్పిగా మారారు. ఎన్టీఆర్ విజయవాడ జిల్లాను కొనసాగించాలని దాదాపుగా నిర్ణయించారు. హిందూపురం జిల్లా కేంద్రంగా కొనసాగే అవకాశం ఉంది. కుప్పం స్పెషల్ రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. నరసాపురానికి భీమవరాన్నే జిల్లా కేంద్రంగా కొనసాగించాలని ఆలోచిస్తున్నారు. అలాగే మన్యం జిల్లాపై సందిగ్ధత నెలకొంది. రాజంపేట, మదనపల్లెని కలిపి జిల్లాగా చేయాలని కడప నేతలలు ప్రతిపాదన చేశారు. ఏప్రిల్ 1వ తేదీ సాయంత్రమే నోటిఫికేషన్ రానుంది. న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండేందుకే నోటిఫికేషన్ జాప్యం చేస్తున్నట్లు సమాచారం. ఉద్యోగుల విభజనలో కూడా తలనొప్పులు ఎదురవుతున్నాయి. ఇంకా ఉద్యోగుల విభజన కొలిక్కిరాలేదు. ఈ రోజు, రేపట్లోగా పూర్తి చేయాలని అధికారులకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి.



# అసోం, మేఘాలయ సరిహద్దు వివాదానికి తెర? 50 ఏళ్లుగా నలుగుతున్న వివాదం




అసోం, మేఘాలయ మధ్య 50 ఏళ్లుగా నలుగుతున్న సరిహద్దు వివాదానికి తెర పడింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమక్షంలో ఇరు రాష్ట్రాల మధ్య ఈ అంశంపై ఓ చారిత్రక ఒప్పందం కుదిరింది. అసోం సీఎం హిమంత విశ్వ శర్మ, మేఘాలయ సీఎం కోన్రాడ్ సంగ్మా మంగళవారం కేంద్ర హోంమంత్రి సమక్షంలో ఈ చారిత్రక ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ సమావేశంలో కేంద్ర అధికారులు, రాష్ట్రాల అధికారులు కూడా పాల్గొన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న సరిహద్దు సమస్యకు స్వస్తి పలకడానికి ఓ ముసాయిదా తీర్మానాన్ని కూడా రూపొందించారు.ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ అసోం, మేఘాలయ మధ్య 50 ఏళ్లుగా ఉన్న సరిహద్దు సమస్య పరిష్కారమైందని అమిత్‌షా పేర్కొన్నారు. మొత్తం 12 అంశాలపై గొడవలుండగా? 6 అంశాలపై ఇరు రాష్ట్రాల సీఎంలు ఓ అంగీకారానికి వచ్చారని, సంతకాలు కూడా చేశారన్నారు. అంటే.. దాదాపుగా 70 శాతం సమస్య పరిష్కారమైందని వివరించారు. ఇక.. మిగతా 6 అంశాలపై కూడా త్వరలోనే ఓ అంగీకారం కుదురుతుందని ప్రకటించారు. 50 ఏళ్లుగా నలుగుతున్న సరిహద్దు సమస్య పరిష్కారానికి చిత్త శుద్ధితో కృషి చేసిన ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు అమిత్‌షా ధన్యవాదాలు తెలిపారు.సరిహద్దు సమస్యను పరిష్కరించడంలో తగిన సూచనలిచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు తమ రాష్ట్రం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని సీఎం కోన్రాడ్ సంగ్మా ప్రకటించారు. ప్రస్తుతం మొదటి దశ తీర్మానాలు జరిగాయని పేర్కొన్నారు. ఇక? ఈ కమిటీలో కీలక పాత్ర పోషించిన అధికారులకు, అసోం ముఖ్యమంత్రి హిమంతకు ధన్యవాదాలు తెలిపారు. మిగిలిన వివాదాలను త్వరలోనే పరిష్కరించుకుంటామని సీఎం కోన్రాడ్ సంగ్మా తెలిపారు. సీఎం హిమంత విశ్వ శర్మ అభివర్ణించారు. మిగతా వివాదాలను కూడా త్వరలోనే పరిష్కరించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.


VISION BHARATH REPORTER
విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్,
MOBILE:
9494498787,9440232308.

# సంపాదకీయం

బుధవారం 30 మార్చి 2022

## 5వ సారి ఫిన్లాండ్ వరల్డ్ హ్యాపీనెస్ కంట్రీ

అభివృద్ధి చెందుతూ ఉన్న భారత్‌లో అన్ని కష్టాలే. మన బాధలు వింటే రామాయణమంతా, చెప్తే భారతమంతా. తాజా ఇండెక్స్‌లో భారత్ ర్యాంక్ మన బాధలు, మన గాధలను స్పష్టం చేస్తోంది. మన కష్టాలు, కన్నీళ్లను ఎత్తిచూపుతుంది. భారత్ ఎదుగుతోంది, మా ప్రభుత్వం వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాం, తాము తీసుకున్న సంచలనాత్మక నిర్ణయాలతో ప్రపంచం చూపు భారత్ వైపు అని కేంద్రం చెప్తోంది. తలసరి ఆదాయంలో వెనుకబడి మన దేశం ఎన్నో మెట్లు ఎక్కాల్సిన అవసరం ఉందని తాజా ఇండెక్స్ స్పష్టం చేస్తోంది.ప్రపంచంలోని ఒక దేశ పరిస్థితి ఆ దేశ ప్రజలు తమ జీవితాల్లో ఎంత సంతోషంగా ఉన్నారో నిర్ణయిస్తుంది. ఈ సంవత్సరం వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్ట్ 2022 ప్రకారం, ఫిన్లాండ్ వరుసగా ఐదవ సంవత్సరం ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశంగా ఎంపికైంది. 146 దేశాల జాబితాలో ఆఫ్ఘనిస్థాన్ అగ్రస్థానంలో ఉంది. సంతోషకరమైన దేశాల జాబితాలో అమెరికా 16వ స్థానంలో ఉండగా, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల కంటే భారత్ వెనుకబడి ఉంది.ఈ ఏడాది వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్ట్‌లో పాకిస్థాన్ 121వ స్థానంలో ఉంది. కాగా భారత్ 136వ స్థానంలో ఉంది. ఈ జాబితాలో బంగ్లాదేశ్ 94వ స్థానంలో, పొరుగున ఉన్న చైనా 72వ స్థానంలో ఉన్నాయి. సంతోషకరమైన దేశాలు ఆఫ్ఘనిస్తాన్ (146వ స్థానం), లెబనాన్ (145వ స్థానం), జింబాబ్వే (144వ స్థానం), రువాండా (143వ స్థానం), బోట్స్వానా (142వ స్థానం), లెసోతో (141వ స్థానం) ఉన్నాయి.తూర్పు ఐరోపా, స్కాండినేవియన్ ప్రాంతం మరియు నార్డిక్ ప్రాంతం ప్రపంచ సంతోష సూచికలో సంతోషం పరంగా మొదటి 10 దేశాలలో అత్యధిక ర్యాంక్‌ను కలిగి ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఫిన్లాండ్ 7.8 పాయింట్లతో మొదటి స్థానంలో ఉండగా డెన్మార్క్ రెండవ స్థానంలో ఉన్నాయి. ఆ తర్వాతి స్థానాల్లో ఐస్‌లాండ్, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్, నార్వే, లక్సెంబర్గ్ ఉన్నాయి. ప్రజలు సంతోషకరమైన జీవితాన్ని గడపడానికి స్కాండినేవియన్ దేశాల వ్యవస్థలో చాలా ప్రత్యేకత ఏమిటి అనే ప్రశ్న ఇక్కడ తలెత్తుతుంది.వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్ట్ మనకు ఇచ్చిన పాయింట్లు 3.8. మొత్తం 146 దేశాల్లో సర్వే నిర్వహిస్తే మన దేశం 136వ స్థానంలో ఉందంటే దేశ జనాభా ఎంత సంతోషంగా ఉన్నారో మనకు అర్థం అవుతుంది. ఒక రకంగా చెప్పాలంటే.. జనులంతా పూర్తి బాధతో ఉన్నారని తాజా రిపోర్ట్స్ స్పష్టం చేస్తున్నాయి. కోవిడ్ మరో 75 మిలియన్ల జనాలను పేదరికంలోకి నెట్టిందని వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్ట్ స్పష్టం చేసింది. అయితే మనం ఏ మాత్రం సంతోషంగా లేమా అంటే.. గుడ్డిలో మెల్ల మాదిరి జింబాబ్వే, ఆఫ్ఘనిస్తాన్ కంటే కాస్తా మెరుగ్గా ఉన్నాం.ఇక ఆ దేశాలకు వచ్చిన పాయింట్లను పరిగణిస్తే.. జింబాబ్వేకు వచ్చిన పాయంట్లు3, 2.8 పాయింట్లతో ఆఫ్ఘనిస్తాన్ చిట్టచివరి స్థానంలో ఉంది. అక్కడి ప్రజలు అసలు ఏ మాత్రం సంతోషంగా లేరని తాజా ఇండెక్స్ స్పష్టం చేస్తోంది. తాలిబన్లు రాజ్యమేలుతున్న ఆఫ్ఘనిస్తాన్ 146 దేశాల్లో అట్టడుగున ఉంది. ఆర్థిక పరిణామాలు, అంతర్జాతీయంగా ప్రపంచ దేశాల సపోర్ట్ లేకపోవడం వంటివి ఆ దేశంపై తీవ్ర ప్రభావం చూపాయి. హ్యాపినెస్ యావరేజ్ 5.6 పాయింట్లుగా వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్ట్ వివరించింది. నార్త్ అమెరికా రీజియన్‌లో కెనాడ టాప్ ప్లేస్‌లో నిలిచింది. సౌత్ అమెరికాలో ఉరుగ్వే హాపియేస్ట్ కంట్రీగా ఉంది. అక్కడ పర్ క్యాప్టా ఇన్‌కమ్ ఎక్కువ, పావర్టీ తక్కువ, మిడిల్ క్లాస్ జనాలు కూడా అక్కడ స్ట్రాంగ్‌గా ఉన్నారు. అందుకే ఉరుగ్వే లాంటివి హ్యాపియేస్ట్ మోడ్‌లో కంటిన్యూ అవుతున్నాయి.ప్రపంచంలోని అత్యంత పేద, మధ్య–ఆదాయ దేశాలలో సామాన్య ప్రజల అతిపెద్ద సమస్యలు ఖరీదైన విద్య, ఖరీదైన చికిత్స, ఖరీదైన రవాణా, ప్రతిరోజూ పెరుగుతున్న ఆహార ధరలు. కానీ ఫిన్లాండ్ వంటి స్కాండినేవియన్–నార్డిక్ ప్రాంతంలో ఏర్పాటు చాలా భిన్నంగా ఉంటుంది. ఇక్కడ ప్రజలకు విద్య, వైద్యం వంటి సౌకర్యాలు ప్రభుత్వం ఉచితంగా లేదా అతి తక్కువ ఖర్చుతో అందజేస్తుంది. ఇది కాకుండా, భద్రత, పోలీసింగ్, మానవ హక్కుల పర్యవేక్షణ, అధిక ఆదాయ స్థాయి, తక్కువ అవినీతి వంటి విషయాలు కఠినమైన చట్టాలు, బలమైన వ్యవస్థల ద్వారా నిర్ధారిస్తాయి. దీంతో సామాన్యుల జీవనం చాలా సులభతరమైంది. ఫిన్లాండ్ జనాభాలో 90 శాతం కంటే ఎక్కువ మంది జీవితంలోని అన్ని దశలలో సమతుల్యంగా పరిగణిస్తారు.ఫిన్లాండ్ చాలా చల్లని వాతావరణంతో తూర్పు ఐరోపాలో ఒక భాగం, చల్లని కాలం 6 నెలల వరకు ఉంటుంది. ఆర్కిటిక్ సర్కిల్‌లో ఉండటం వల్ల ఈ దేశంలోని అనేక ప్రాంతాల్లో 6 నెలల పాటు రాత్రిపూట ఉంటారు. మన పర్యావరణం కంటే చాలా భిన్నమైనప్పటికీ ఫిన్లాండ్ ప్రజలు సంతోషంగా జీవించడం నేర్చుకున్నారు. మంచు, వాన, చలి మధ్య కూడా ఇక్కడి ప్రజలు జీవితాన్ని సంపూర్ణంగా ఆస్వాదిస్తున్నారు. మంచులో జాగింగ్, రైడింగ్, సైకిల్ తొక్కడం కోసం కూడా వెళ్తుంటారు. సంవత్సరంలో వెచ్చని నెలల్లో, ఇక్కడ ప్రజలు బహిరంగ నిద్ర, సైక్లింగ్, కయాకింగ్, హైకింగ్, క్యాంపింగ్ వంటి ప్రత్యేక కార్యకలాపాలను ఆస్వాదిస్తారు. మంచుతో కప్పబడిన పర్వతాలు, దట్టమైన అడవులు, పర్యాటక ప్రదేశాలతో కూడిన కాలుష్య రహిత వాతావరణం ప్రజల జీవితాలకు భిన్నమైన తాజాదనాన్ని అందిస్తోంది.నిరుద్యోగులు, మంచి ఉద్యోగం లేని వారి కోసం ప్రభుత్వ వ్యవస్థ కూడా ఉంది. డెన్మార్క్‌లో ఉద్యోగం లేనందుకు ప్రభుత్వం నెలకు స్టైపెండ్ ఇస్తుంది. అదనంగా, ఫిన్లాండ్, డెన్మార్క్ ప్రతి పౌరుడికి ఉచిత విద్య, ఉచిత ఆరోగ్య సంరక్షణను అందిస్తాయి. ప్రపంచంలోనే అతి తక్కువ నేరాల రేటు ఉన్న దేశాల్లో ఫిన్లాండ్ ఒకటి. దేశం పర్యాటకులకు కూడా సురక్షితంగా పరిగణిస్తారు. ఫిన్లాండ్ కూడా తన విద్యా వ్యవస్థలో సంవత్సరాలలో గొప్ప పురోగతిని సాధించింది. ఇక్కడి పాఠశాలలు, కళాశాలలు కేవలం పుస్తక జ్ఞానం కంటే విద్యార్థుల వృత్తిపరమైన అభ్యాసం, అభ్యాస నైపుణ్యాలపై దృష్టి పెడతాయి. దేశంలోని ప్రజలందరికీ సార్వత్రిక ఆరోగ్య వ్యవస్థ ఉంది. అంటే ప్రతి ఒక్కరూ ప్రభుత్వం నుండి అత్యుత్తమ, సమానమైన వైద్య సదుపాయాలను అందుతాయి. ఉపాధి అవకాశాల సమానత్వానికి దేశం పేరుగాంచింది. ఈ లక్షణాలన్నింటి కారణంగా, ఫిన్లాండ్, డెన్మార్క్, నార్వే వంటి దేశాలను ప్రపంచంలోని సంతోషకరమైన ప్రాంతాలుగా పిలుస్తారు.

# అనంతలో జేసీ హవా...



అనంతపురం, మార్చి 29, మా రేంజ్.. ఒక్క నియోజకవర్గం కాదు.. ఒక పార్లమెంట్ కాదు.. జిల్లా మొత్తం శాసిస్తాం.. ఎవరికి ఎక్కడ టికెట్ ఇవ్వాలి.. ఎందుకు ఇవ్వాలి.. మేమే డిసైడ్ చేస్తాం.. ఇదీ జేసీ ప్రభాకర్ రెడ్డి అభిప్రాయమా.. అంటే అనంత తెలుగుదేశం పార్టీలో ఇదే నిజం అంటూ చర్చ నడుస్తోంది. అందుకే ఒక్కొక్క నియోజకవర్గంలో పాగా వేసేందుకు బాహుబలి స్టైల్ పావులు కదుపుతున్నారు జేసీ బ్రదర్స్. ప్రతి నియోజకవర్గంలో తమకు అనుకూలంగా ఉండేవారిని దింపేందుకు రెండేళ్ల ముందు నుంచే ప్లాన్స్ వేస్తున్నారు. తాము చేయాలనుకున్నది.. చెప్పాలనుకున్నది సూటీగా, స్పష్టంగా చెబుతున్నారు.. ఇలా అన్ని నియోజకవర్గాలపై ఫోకస్ చేయమని అధిష్టానం చెప్పిందా..? అసలు అనంత టీడీపీలో ఏం జరుగుతోంది??ఎన్నికలకు ఇంకా రెండేళ్ల ముందే అనంతలో రాజకీయాలు రగులుతున్నాయి.. అధికార పార్టీలో ప్రస్తుతం మంత్రి ఎవరన్నది డిస్కషన్ పీక్‌లో ఉంటే.. ప్రతిపక్షమైన టీడీపీలో 2024లో ఎవరు బరిలో ఉంటారన్నదానిపై పెద్ద లొల్లి జరుగుతోంది. అయితే, ఏ నియోజకవర్గానికి ఆ నియోజకవర్గంలో గొడవలు ఉంటే.. అసలు జిల్లాను మొత్తం ఓన్ చేసుకోవాలని చూస్తున్నారు.. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి సోదరులు. అసలు జేసీ బ్రదర్స్ వ్యూహమేంటి.. వారు ఏం చేయాలనుకుంటున్నారు.. వాస్తవంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జిల్లాను మొత్తం గ్రిప్ లో పెట్టుకున్నారు.. జేసీ బ్రదర్స్. అందులోనూ జేసీ దివాకర్ రెడ్డి బాగా లీడ్ చేసే వారు. గతంలో అనంతపూర్ జిల్లా తెలుగుదేశం పార్టీని పరిటాల రవి చక్రం తిప్పితే.. కాంగ్రెస్‌లో జేసీ దివాకర్ రెడ్డి ఆధిపత్యం చూపించే వారు. కానీ రాష్ట్ర విభజన తరువాత జేసీ బ్రదర్స్ అనుకోకుండా టీడీపీలోకి రావడంతో పరిస్థితి అంతా తలకిందులైంది. కాంగ్రెస్ తరహాలో 2014 అసెంబ్లీ ఎన్నికల సమయంలో జేసీ బ్రదర్స్ గెలవడంతో ఇటు టీడీపీలో కూడా వారి గుప్పిట్లో వెళ్లింది.అదే దూకుడుతో జేసీ బ్రదర్స్ జిల్లాను మొత్తం గ్రిప్ లో పెట్టుకోవాలని చూశారు. అందుకే అనంతపురం పార్లమెంట్‌లో కొన్ని నియోజకవర్గాలను తమ గ్రిప్ లోకి తీసుకోవాలనుకున్నారు. కానీ అక్కడున్న ఎమ్మెల్యేలు దానిని బాగా అడ్డుకున్నారు. ఆ తరువాత 2019 ఎన్నికల్లో కూడా ఎవరెవరికి టికెట్లు ఇవ్వాలన్న దానిపై జేసీ బ్రదర్స్ ఓపెన్‌గా కామెంట్ చేశారు. కానీ అధిష్టానం వాటిలో కొన్ని పరిగణలోకి తీసుకుంది. మరికొన్ని రిజెక్ట్ చేసింది. అయితే ఆ ఎన్నికల్లో జేసీ బ్రదర్స్ కుమారులిద్దరూ అటు పార్లమెంట్‌లో ఇటు తాడిపత్రిలో కూడా ఓటమి పాలు కావడంతో జేసీ బ్రదర్స్ సైలెంట్ అయ్యారు. ఇక పెద్దాయన జేసీ అయితే మొదట్లో కాస్త హడావుడి కనిపించినా.. దాదాపు ఏడాది కాలంగా ఆయన పూర్తి సైలెంట్‌గా ఉన్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి మాత్రం పలు కేసుల్లో జైలుకు వెళ్లడం.. వచ్చిన తరువాత తాడిపత్రి మున్సిపాల్టీలో మళ్లీ గెలవడంతో స్టేట్ మొత్తం మళ్లీ ఇటు వైపు చూసేలా చేశారు. దీనికి తోడు అధికార పార్టీని ఢీకొట్టి.. జైలుకు వెళ్లి, మళ్లీ ఎన్నికల్లో గెలవడంతో జిల్లా టీడీపీలో జేసీ ఫ్యామిలీపై సింపతీతో పాటు వీరు సరైన లీడర్స్ అన్న చర్చ జరిగింది?.ఇక్కడి వరకు బాగానే ఆ తరువాత నుంచి జేసీ వేసిన అడుగులు దారి తప్పాయి. ఆయన కేవలం తాడిపత్రికి పరిమితం కాకుండా పక్క నియోజకవర్గాల్లోకి ఎంటర్ అయ్యారు. సేవ్ టీడీపీ, సేవ్ కార్యకర్తల పేరుతో అన్ని నియోజకవర్గాల్లో యాత్రలు చేప్టటారు. దీనికి తోడు టీడీపీ రాయలసీమ స్థాయి సమావేశంలో కాల్వ శ్రీనివాసులపై నేరుగా కామెంట్స్ చేయడం పార్టీలో పెద్ద రచ్చకు దారి తీసింది. జిల్లాలోని కొన్ని నియోజకవర్గాలకు జేసీ వెళ్లి పర్యటించడం.. ఇక్కడ నాయకులు సరిగా లేరు.. టికెట్లు వేరే వారికి ఇవ్వాలంటూ బహిరంగ కామెంట్స్ చేశారు.దీనికి టీడీపీ నేతలు వరుసబెట్టి జేసీ పై విమర్శలు చేశారు. అదే సమయంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి.. నా నియోజకవర్గంలోకి వస్తే నేను నీ నియోజకవర్గంలో వస్తానంటూ తాడిపత్రి యాత్ర చేపట్టారు. దీంతో విషయం పీక్ స్టేజీకి పోయిందని గమనించిన అధిష్టానం ఎవరికి నియోజకవర్గాల్లో వారే ఉండాలని.. ఇతరుల నియోజకవర్గాల్లో జోక్యం చేసుకోకూడదని ఒక హెచ్చరిక లాంటి నోట్ విడుదల చేసింది. ఆ తరువాత జేసీ సైలెంట్ అయ్యారు, తాజాగా జేసీ ప్రభాకర్ రెడ్డి మళ్లీ తన పని మొదలు పెట్టారు. సేవ్ టీడీపీ కార్యకర్తల పేరుతో పుట్టపర్తి నియోజకవర్గ పర్యటనలో కొండకమర్లకు జేసీ వెళ్లారు. అక్కడ జేసీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం సృష్టించాయి. మాజీ మంత్రి పల్లెకు టికెట్ ఇవ్వకూడదని ఇస్తే పార్టీ ఓటమి కాయమని.. అదే సందర్భంలో చంద్రబాబు కూడా సీఎం కాలేడన్నారు. అంతే కాదు.. జిల్లాలో చాలా నియోజకవర్గాల్లో అభ్యర్థులు మార్చకపోతే.. పార్టీ గెలుపు కష్టమని జేసీ అన్నారు. దీనికి మాజీ మంత్రి పల్లె తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. ఒక్క సారి ఎమ్మెల్యేగా గెల్చిన నువ్వు చెప్పేదేంటి నేను మూడు సార్లు ఎమ్మెల్యే అయ్యాను.. మంత్రిగా చేశాను.. చీఫ్ విప్ గా చేశాను.. ముందు నీ నియోజకవర్గంలో చూసుకో అంటూ చురకలంటించారు. అయితే జేసీ ఫ్యామిలీ జిల్లాను లీడ్ చేయాలని చూస్తోందని టీడీపీలో కొందరు అంటున్నారు. అందుకే పుట్టపర్తి, అనంతపురం, గుంతకల్లు, రాయదుర్గం ఇంకా కొన్ని నియోజకవర్గాల మీద గ్రిప్ సాధించే ప్రయత్నం చేస్తున్నారని అంటున్నారు. ఇప్పుడు పెద్దాయని జేసీ దివాకర్ రెడ్డి సైలెంట్ గా ఉన్నారు. ప్రస్తుతం జేసీ ఫ్యామిలీ మీద జిల్లా కంటే.. వారి కుమారులు పవన్, అస్మిత్ లను గెలిపించడమే ప్రధానమైన కార్తవ్యం. ఇలాంటి సమయంలో అన్ని నియోజకవర్గాల్లో తలదూర్చి.. పార్టీ దృష్టిలో, జిల్లాలో సీనియర్ నాయకుల దృష్టిలో చెడ్డ అవుతున్నారన్న టాక్ కూడా నడుస్తోంది?రోజులు పాత కాలంలో లాగా లేవు.. గతంలో కాంగ్రెస్ పార్టీలో చేసినట్టు.. ఇక్కడ చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని.. గతంలోనే కొందరు తెలుగు దేశం పార్టీ నేతలు హెచ్చరించారు. మరి జేసీ తన పంతాన్ని, దూకుడును తగ్గించుకుంటారా.. లేక తగ్గేదే లే? జిల్లాను శాసిస్తామని అంటారా చూడాలి..

# భారీగా పెరిగిన మడ అడవులు...

విజయవాడ, మార్చి 29,మడ అడవుల వృద్ధిలో కృష్ణా?గుంటూరు జిల్లాలు ముందు వరుసలో నిలిచాయి. 15 ఏళ్ల నుంచి చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలు ఎంతో సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం మడ అడవుల వృద్ధిలో వరుసగా రెండోసారి కృష్ణా?గుంటూరు జిల్లాలు గణనీయమైన వృద్ధి సాధించాయి. సాధారణంగా మంచినీరు, ఉప్పునీరు కలిసే నదీ ముఖద్వారం ప్రాంతంలోనే మడ అడవులు పెరుగుతాయి. కృష్ణా జిల్లాలోని కోడూరు మండలం పాలకాయతిప్ప నుంచి నాగాయలంక మండలం గుల్లలమోద వరకు మడ అడవులు విస్తరించి ఉన్నాయి. అవనిగడ్డ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో మడ అడవులను వృద్ధి చేసేందుకు 2006లో ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. నదీ ముఖ ద్వారం వద్ద ఖాళీ ప్రాంతాలను గుర్తించి మడ అడవులు, పలు రకాల మొక్కల పెంపకాన్ని చేపట్టారు. ఫిష్‌బోన్ (చేప ముళ్లు) ఆకారంలో ఫీడర్ చానల్స్, ఫీల్డ్ చానల్స్‌ను ఏర్పాటు చేసి వీటి ద్వారా పలు రకాల మొక్కలు పెంచారు. తెల్లమడ, నల్లమడ, పొన్న, దుడ్డు పొన్న, గజరా, పుచ్చ వంటి రకాల మొక్కల విత్తనాలను నాటి వాటిని సంరక్షించే చర్యలు చేపట్టారు. 2019 ఫారెస్ట్ సర్వే అ?ఫ్ ఇండియా నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో మడ అడవుల వృద్ధిలో కృష్ణా?గుంటూరు జిల్లాలు మొదటి స్థానంలో నిలిచాయి. 2021 నివేదికలోనూ ఈ జిల్లాలు ముందంజలోనే ఉన్నాయి. కృష్ణా?గుంటూరు జిల్లాల్లో ప్రస్తుతం 19,481.61 హెక్టార్లకు మడ అడవులు విస్తరించి ఉన్నాయి. 2021 ఫారెస్ట్ సర్వే ఆ?ఫ్ ఇండియా నివేదిక ప్రకారం దేశంలోనే 647 చదరపు కిలోమీటర్ల వృద్ధిరేటుతో ఆంధ్రప్రదేశ్ అత్యధిక పెరుగుదల రాష్ట్రంగా ముందు వరుసలో నిలిచింది. 632 చ.కి.మీ వృద్ధితో తెలంగాణ రెండో స్థానంలో ఉండగా, 537 చ.కి.మీ వృద్ధితో ఒడిశా మూడో స్థానంలో ఉంది. కృష్ణాజిల్లాలోని నాగాయలంక మండల పరిధిలోని పలు తీర ప్రాంత గ్రామాల్లో విస్తరించిన మడ అడవులు అరుదైన జంతువులు, పక్షులకు ఆవాసంగా మారాయి. దేశంలోనే అరుదుగా కనిపించే పిషింగ్ క్యాట్ (బావురు పిల్లి) ఈ ప్రాంతంలోనే ఎక్కువగా కనిపిస్తుంటుంది. నీటికుక్కలు, అరుదైన సముద్రపు తాబేళ్లు, పెలికాన్ (గూడబాతు), కింగ్ ఫిషర్స్ పక్షులు తదితర పక్షిజాతులు ఈ ప్రాంతంలో సందడి చేస్తుంటాయి.పదిహేనేళ్ల నుంచి పడుతున్న శ్రమకు దక్కిన ఫలితమిది. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఎప్పటికప్పుడు అధికారులు, సిబ్బంది ఎంతో శ్రమించి నాటిన మడ చెట్లను కంటికి రెప్పలా కాపాడుకున్నాం. మడ అడవుల వృద్ధి వల్ల రానున్న రోజుల్లో ఈ ప్రాంతం పర్యాటకంగా ఎంతో అభివృద్ధి స్యాధించనుంది.

# సోముకు తప్పని ఇంటిపోరు



విజయవాడ, మార్చి 29,సోము వీర్రాజు ఇటు ఓపెన్ హార్ట్‌లో బిజీగా ఉన్నారు. అటు, విజయవాడలో ఆదివారం ఆయనతో సంబంధం లేకుండా బీజేపీ యాక్టివ్ నేతలు ఓ కీలక సమావేశం నిర్వహించారు. ఆ భేటీకి హాజరైన వారంతా పక్కా జగన్‌రెడ్డి యాంటీ బ్యాచ్. హార్డ్‌కోర్ కమల దళం. ఇక, సీఎం జగన్‌కు అనుకూల వర్గంగా ముద్రపడిన సోము వీర్రాజు, విష్ణువర్ధన్‌రెడ్డి లాంటి నేతలెవరికీ ఆ మీటింగ్ గురించి ఇన్ఫర్మేషన్, ఇన్విటేషన్ లేదు. ఏకంగా పార్టీ అధ్యక్షునికే సమాచారం లేకుండా జరిగిన ఆ సమావేశం ఇప్పుడు ఏపీ బీజేపీలో హాట్ టాపిక్‌గా మారింది. వీర్రాజుపై విసుగుచెందిన కొందరు బీజేపీ లీడర్స్.. ఆ మీటింగ్‌లో గట్టి వాయిస్ వినిపించడం.. త్వరలోనే సోముకు చెక్ పెడతారంటూ ప్రచారం జరుగుతుండటం ఆసక్తికర పరిణామం.విజయవాడలో ఓ హోటల్‌లో జరిగిందీ ఆ కీలక సమావేశం. పైకి మాత్రం జాతీయ కార్మిక సంక్షేమ బోర్డ్ చైర్మన్ వల్లూరి జయప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో.. బీజేపీ జాతీయ కార్యదర్శి వై.సత్యకూమార్‌కు ఆత్మీయ సమావేశం పేరుతో ఈ సభ జరిగింది. అయితే, ఆ మీటింగ్ వెళ్లిన వారంతా యాంటీ వీర్రాజు.. యాంటీ జగన్‌రెడ్డి వర్గం కావడం ఇంట్రెస్టింగ్ పాయింట్. కన్నా లక్ష్మినారాయణ, లంకా దినకర్, తురగా నాగభూషణం, జమ్ముల శ్యామ్ కిషోర్, కిలారు దిలీప్, పాతూరి నాగభూషణం, మాజీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, రమేష్ నాయుడు, షేక్ బాజీ, శ్రీనివాసరాజు తదితరులు బెజవాడ భేటీకి హాజరయ్యారు. యూపీలో బీజేపీ గెలుపునకు కృషి చేసిన బీజేపీ జాతీయ కార్యదర్శి సత్య కుమార్‌ను అంతా పొగడ్తలతో ముంచెత్తారు. యూపీలానే ఏపీలోనూ.. బీజేపీ ఎదుగుదలకు ప్రయత్నించాలని సత్యకుమార్‌ను కోరారు. ఇక, ఏపీకి ఏకైక రాజధాని అమరావతేనని.. రాజధాని అమరావతిని కదిలించే శక్తి, వ్యక్తి దేశంలో ఇంత వరకు ఎవరూ పుట్టలేదని, భవిష్యత్తులో పుట్టబోరని సత్యకుమార్ సైతం స్ట్రాంగ్ మెసేజ్ ఇచ్చారు. సోము వీర్రాజు లేకుండా విజయవాడలో ఇంతటి కీలక సమావేశం జరగడం.. పలు ఊహాగానాలకు ఛాన్స్ ఇస్తోంది. బీజేపీలో ఉన్న వైసీపీ ఫేవర్ బ్యాచ్‌కు చెక్ పెట్టేందుకే.. ఈ భేటీ జరిగిందని అంటున్నారు. అధ్యక్ష మార్పుపైనా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. మోదీ, అమిత్‌షా, నడ్డాలతో నేరుగా మాట్లాడగల పలుకుబడి ఉన్న పార్టీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ ముందు వారంతా వీర్రాజు వ్యవహార శైలిపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేసినట్టు సమాచారం. వైసీపీ భజన చేస్తూ.. అధికారపార్టీని వదిలేసి ప్రతిపక్ష టీడీపీపై విరుచుకుపడే సోము, విష్ణులాంటి వారితో పార్టీకి తీవ్ర నష్టం చేకూరుతోందని ఆ వర్గమంతా ఆగ్రహంతో ఉంది. అందుకే, వీర్రాజుకు వల్లూరి జయప్రకాష్ నారాయణ–జేపీతో చెక్ పెట్టాలనేది వ్యూహంగా తెలుస్తోంది. ఇప్పటికే సోముపై అధిష్టానానికి అనేక ఫిర్యాదులు అందడం, జగన్–వైసీపీతో ఏపీ బీజేపీ అంటకాగుతుండటం, జనసేనానిని కలుపుకోలేక పోతుండటం, అమిత్‌షా చెప్పినా అమరావతి ఇష్యూను టేకప్ చేయకపోవడం.. ఇలా వీర్రాజు ఫెయిల్యూర్స్‌పై అసలైన కాషాయవాదులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. అందుకే, విజయవాడ తరహా ప్రత్యేక సమావేశాలతో మరింత మద్దతు కూడగడుతున్నారు. పరిస్థితులు చూస్తుంటే త్వరలోనే సోమును అధ్యక్ష పదవి నుంచి సాగనంపే అవకాశాలు ఎక్కువే అంటున్నారు.

# ఆ స్థలాన్ని అక్రమించలేదు

### ఎంపి ఎంవివి సత్యనారాయణ వివరణ

విశాఖపట్నం ఇంటలిజెన్స్ ఎస్పీ మధు స్థలాన్ని తాను ఆక్రమించుకొనే ప్రయత్నం చేసినట్టుగా మీడియాలో వచ్చిన వార్తలను విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఖండించారు. రోడ్డు మధ్యలోనే ఈ స్థలం ఉందన్నారు. ఇప్పటి వరకు ఈ ప్రాంతమంతా రోడ్డే అనుకొన్నామని ఎంపీ చెప్పారు.తన స్థలంలో గోడ నిర్మించుకొంటుంటే అడ్డుకొన్నారని తాను చెప్పానని ఎస్పీ మధు చెప్పారన్నారు. కానీ ఓ వర్గం మీడియాలో మాత్రం ఎంపీ ఈ భూమిని ఆక్రమించుకొంటున్నారని తప్పుడు ప్రచారం చేశారన్నారు. స్వంత స్థలంలోనైనా ఏదైనా అనుమతులు వచ్చిన తర్వాతే నిర్మాణాలు చేయాలన్నారు.. కానీ ఎస్పీకి చెందిన భూమిలో కూడా అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపట్టారని ఎంపీ వివరించారు.ప్రభుత్వ నిబంధనలను తాము కానీ, తమ సంస్థ కానీ ఉల్లంఘించలేదని ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ స్పష్టం చేశారు. ఎస్పీ మధుకు ఈ భూమిని విక్రయించిన వ్యక్తి ఆయనను మోసం చేశారని విశాఖ ఎంపీ చెప్పారు. మధు కొనుగోలు చేసిన 500 గజాల స్థలంలో 300 గజాల భూమి వివాదంలో ఉందన్నారు. 150 గజాలకు ఎలాంటి ఇబ్బంది లేదని రెవెన్యూ అధికారులు క్లియరెన్స్ ఇచ్చారని ఎంపీ వివరించారు.అయితే ఎస్పీ మధు తన స్థలంలో గోడ నిర్మాణానికి సంబంధించి తమకు అభ్యంతరం లేదన్నారు. అయితే అర్ధరాత్రి గోడ నిర్మించేందుకు పూనుకోవడంతో పాటు అనుమతి లేకుండా గోడ నిర్మిస్తున్నారని తాను నిలిపివేయాలని అధికారులను కోరానని ఎంపీ సత్యనారాయణ తెలిపారు.

# ఆర్ ఆర్ ఆర్ రాజీనేనా...

ఏలూరు, మార్చి 29, వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణరాజు రాజీనామా ఇక లేనట్లే చెప్పుకోవాలి. ఫిబ్రవరి 5వ తేదీ తర్వాత రాజీనామా చేస్తానన్న ఆయన ఇప్పుడు రాజీనామా ఊసే ఎత్తడం లేదు. ఆయన తన ఆలోచనను విరమించుకున్నట్లు సన్నిహితులు చెబుతున్నారు. ఇంకా లోక్ సభ ఎన్నికలకు రెండేళ్లు సమయం ఉండటంతో రాజీనామా చేసి తాను మరో పార్టీ తరుపున గెలిచి జగన్ కు గుణపాఠం చెప్పాలనుకున్నారు. అందుకే జగన్ పార్టీ మీద నేరుగా విమర్శలు చేస్తున్నారు. తాను అనుకున్నది... వారి ఎంపిక పూర్తయిందట రఘురామ కృష్ణరాజు పై అనర్హత వేటు పిటీషన్ కూడా పెండింగ్ లో ఉంది. అయితే ఇప్పటికిప్పుడు దానిమీద ఎలాంటి చర్యలను స్పీకర్ తీసుకునే అవకాశం లేదని చెబుతున్నారు. ఇక రఘురామ కృష్ణరాజు ఎంపీ పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరి, నరసాపురం నుంచి జనసేన, బీజేపీ కాంబినేషన్ లో ఒక ఊపు ఊపేద్దామని భావించారు. కానీ బీజేపీ అగ్రనాయకత్వం రాజీనామా విషయం ఆలోచించమని చెప్పారని తెలిసింది. బీజేపీ హైకమాండ్ నుంచి..... ఇంకా ఎన్నికలకు రెండేళ్లు సమయం ఉండటం, ఈ ఏడాది గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో రాజీనామా వద్దని ఆయనకు ఢిల్లీ పెద్దలు సూచించారని చెబుతున్నారు. మరోవైపు జిల్లా కేంద్రాల ఏర్పాటుపై కూడా తన ప్రాంతంలో నిరసనలు పెద్దయెత్తున జరుగుతున్నాయి. జిల్లాల ఏర్పాటు పూర్తయిన తర్వాత దీనిపై కొంత క్లారిటీ వచ్చే అవకాశముంది. నరసాపురంను జిల్లా కేంద్రంగా చేయాలని రఘురామ కృష్ణరాజు కూడా డిమాండ్ చేస్తున్నారు ఈ ప్రాంతంలో ప్రభుత్వంపై కొంత వ్యతిరేకత పెరిగేంత వరకూ వెయిట్ చేయాలని రఘురామ కృష్ణరాజుకు కొందరు సూచించినట్లు తెలిపింది. అందుకే తాను విధించిన డెడ్ లైన్ దాటి నెల గడుస్తున్నా ఆయన రాజీనామా ఊసు ఎత్తడం లేదంటున్నారు. బీజేపీ నుంచి చేరికకు క్లారిటీ లేకపోవడం, జిల్లా కేంద్రాల నిర్ణయం తర్వాతనే తన రాజీనామా ఉంటుందని ఆయన చెబుతున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద రఘురామ కృష్ణరాజు రాజీనామా ఈసారికి ఇక లేనట్లే అనుకోవాలి.

# ఎస్పీ వర్సెస్ ఎంపీ

విశాఖపట్టణం, మార్చి 29,ఖాళీ జాగా కనిపిస్తే చాలు నేతలు కబ్జాచేస్తున్నారు. ప్రభుత్వ, అటవీ, బంజరు, చెరువు, ఈనాం ఇలా భూములు ఏవైనా సరే హాంఫట్ అనిపిస్తున్నారు. ఎకరాలకొద్దీ స్వాధీనం చేసుకుని ఇష్టానుసారంగా దోచుకుంటున్నారు. కొందరైతే అటవీ, ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని అడ్డొచ్చినవారి సంగతేంటో తేల్చేస్తున్నారు. రికార్డుల్లో ఏమాత్రం లొసుగులు ఉన్నా ప్రైవేటు భూములను ఆక్రమించేస్తున్నారు. ఇచ్చింది తీసుకుని స్థలం ఖాళీచేయాలంటూ హెచ్చరిస్తున్నారు. మాట వినకుంటే రౌడీమూకలు, పోలీసులను రంగంలోకి దింపి బెదిరిస్తున్నారు. కొత్త రికార్డులను సృష్టించి కోర్టులపాలు చేస్తున్నారు. కేసులు కోర్టుల్లో ఉండగానే ఆ భూములను అడ్డగోలుగా విక్రయించి జేబులు నింపుకుంటున్నారు. స్థలం కనిపిస్తే చాలు కబ్జా చేసి భూ రాబందులుగా మారిపోతున్నారు.రూపాయి.. రూపాయి కూడబెట్టి కొనుకున్న స్థలంలో ఎవరో వచ్చి రోడ్డు వేసుకుంటే తానూ ఎలా భరిస్తానని వాపోయాడు విశాఖ ఇంటెలిజెన్స్ ఎస్పీ మధు. తన వెంచర్ సౌలభ్యం కోసం ఒకమాట కూడా చెప్పకుండా ఇలా చేస్తే తమ పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. దీంతో ఇది కాస్తా.. ఎంపీ వర్సెస్ ఐపీఎస్‌గా మారిపోయింది. ఎంపీ ఎంవీవీ సత్యన్నారాయణకు చెందిన నిర్మాణ కంపెనీపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఎంపీ ఎంవీవీకి చెందిన కొత్త వెంచర్ కోసం రోడ్డు నిర్మాణం చేపట్టారు. అది పక్కనే ఉన్న ఇంటెలిజెన్స్ బ్యూరో ఎస్పీ మధుకు చెందిన స్థలంలో రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు.విశాఖలోని బక్కన్నపాలెం సర్వే నంబర్ 90/1o లో ఇంటెలిజెన్స్ బ్యూరో ఎస్పీ మధు కాంపౌండ్ వాల్ నిర్మిస్తుండగా.. ఎంవీవీ అనుచరులు అడ్డుకున్నారు. ఈ విషయంపై పీఎం పాలెం పోలీస్‌స్టేషన్‌లో మధు ఫిర్యాదు చేశారు. తన స్థలంలో ఎంవీవీ వెంచర్ కోసం రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారని ఆరోపించారు. అది గమనించి తన స్థలంలో కాంపౌండ్‌వాల్ నిర్మిస్తుండగా అడ్డుకున్నారని చెప్పారు. తన పరిస్థితే ఇలా ఉంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ఎస్పీ మధు ప్రశ్నించారు.ఎస్పీ మధు చేసిన ఆరోపణలను ఎంపీ ఎంవీవీ సత్యన్నారాయణ ఖండించారు. మధు అర్ధరాత్రి అక్కడ గోడ నిర్మిస్తుండటంతో స్థానికులు సమాచారం ఇచ్చారన్నారు. వారి ఫిర్యాదుతో అనుమానం వచ్చి పనులు ఆపేశామన్నారు. రికార్డ్సులో అది లే అవుట్ రోడ్‌గా చూపిస్తోందన్నారు ఎంవీవీ సత్యన్నారాయణ. ఆ భూమి నిజంగానే ఎస్పీ సొంతమైతే తమకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు ఎంవీవీ సత్యన్నారాయణ.

# మళ్లీ మాగుంట సైకిల్ సవారీ..?

ఒంగోలు, మార్చి 29, ఇటీవల జనసేనాని పవన్ కల్యాణ్ కొంతమంది వైసీపీ నేతలను పొగిడారు. అధికార పార్టీలోనూ కొందరు మంచి నేతలు ఉన్నారని.. వారందరికీ నా నమస్కారాలని చెప్పారు. అలాంటి ఇద్దరు ముగ్గురు నేతల్లో ఆనంతో పాటు మాగుంట కూడా ఉన్నారు. పీకే పొగడటంతో వైసీపీ ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పేరు ఒక్కసారిగా మారుమోగిపోయింది. ఒక్క డైలాగ్‌తో మాగుంట ఇమేజ్ మరింత పెరిగిపోయింది. అయితే, వైసీపీలో ఉంటేగింటే అరాచక నేతలే ఉండాలి కానీ, ఇలాంటి మంచి నాయకులు పార్టీలో ఇమడటం ఎలా సాధ్యం? ఆయన గతం టీడీపీలో కొనసాగింది కాబట్టి.. ఆ మాత్రమైనా మంచి పేరు ఉంది. కానీ, వైసీపీలోకి వచ్చాక.. ఎంపీగా గెలిచాక.. ఎందుకొచ్చామా ఈ పార్టీలోకి అన్నట్టు ఉంటున్నారు మాగుంట శ్రీనివాసులురెడ్డి. దేశముదురు బాలినేని శ్రీనివాసరెడ్డితో.. మాగుంట శ్రీనివాసులురెడ్డికి అస్సలు పడటం లేదంటున్నారు. జిల్లాలో మాగుంట వర్గాన్ని బాలినేని టార్గెట్ చేస్తున్నారనేది వాస్తవం. నిత్య వివాదాలతో అధికార పార్టీలో ఉన్నా.. తనకు పలుకుబడి, ప్రాభవం లేకుండా పోయిందని.. జగన్‌తో బంధుత్వం ఉండటంతో మంత్రి బాలినేనిదే హవా కొనసాగుతోందని.. పైగా తన కాంట్రాక్టు పనుల్లో కొర్రీలు పెడుతూ తనను అణగదొక్కే పనులు చేస్తున్నారని ఎంపీ మాగుంట తెగ మండిపడుతున్నారు. ఇలా, వైసీపీలో, జిల్లాలో అత్యంత ఇబ్బందికర పరిస్థితుల్లో ఉండగా.. సడెన్‌గా జనసేనాని పొగడ్తలతో మాగుంట పార్టీలో కొనసాగడంపై పునరాలోచనలో పడ్డారని తెలుస్తోంది. టీడీపీ-జనసేన పొత్తు కుదిరితే.. మాగుంట వైసీపీని వీడి.. టీడీపీలో చేరేందుకు సిద్ధమైనట్టు సమాచారం. 2014 ఎన్నికలకు ముందు టీడీపీలో చేరిన మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత టీడీపీ ఆయనకు ఎమ్మెల్సీ సీటు ఇచ్చింది. 2019 ఎన్నికలకు ముందు టీడీపీని వీడి వైసీపీలో చేరి ఒంగోలు లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందారు. గెలవనైతే గెలిచారు కానీ.. వైసీపీలో ఆయన అంత సౌకర్యంగా లేరని, గ్రూప్ పాలిటిక్స్‌తో, మరీ ముఖ్యంగా మంత్రి బాలినేని తీరుతో విసుగు చెందారని.. జగన్‌కు చెప్పుకున్నా.. ఓదార్పు దక్కకపోవడంతో.. తన రాజకీయ భవిష్యత్తుపై పునరాలోచన చేస్తున్నారని తెలుస్తోంది.ఇక, వచ్చే ఎన్నికల్లో తన కుమారుడు రాఘవరెడ్డితో రాజకీయ అరంగేట్రం చేయించాలని భావిస్తున్నారు మాగుంట. ఇప్పటికే ఈ విషయం పలుమార్లు పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి చెవిన వేశారట. అయితే, ఆయన నుంచి ఎలాంటి పాజిటివ్ రెస్పాన్స్ రాకపోవడంతో.. తన కొడుకు పొలిటికల్ కెరీర్‌పై మాగుంటకు భయం పట్టుకుందట. మంత్రి బాలినేనిని కాదని జిల్లాలో నెగ్గుకరాలేమని.. తన కుటుంబ ఎదుగుదలను ఆయన ఎలాగూ అడ్డుకుంటారు కాబట్టి.. వేరే దారి చూసుకోవడమే చూసుకోవడమే బెటర్ అనేది ఎంపీ ఆలోచనలా ఉంది. మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తన తనయుడు రాఘవరెడ్డిని బరిలో దింపాలని ఆయన భావిస్తున్నారు. అయితే, ఆ స్థానంపై అధిష్టానం నుంచి సానుకూలత రాకపోవడంతో.. వైసీపీని వీడి టీడీపీలో చేరితే ఎలా ఉంటుందని తన సన్నిహితులతో చర్చిస్తున్నారని సమాచారం. మరోవైపు, మాగుంట ప్రపోజల్‌కి టీడీపీ వర్గాల నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చిందని అంటున్నారు. శ్రీనివాసులురెడ్డికి ఎంపీ టికెట్, ఆయన కుమారుడికి మార్కాపురం అసెంబ్లీ సీటు ఇచ్చేందుకు సైకిల్ పార్టీ సిద్ధంగా ఉందనే మెసేజ్ మాగుంటకు చేరిందట. వైసీపీలో ఎలానూ ఇమడలేకపోతున్నారు.

బాలినేనితో వేగలేకపోతున్నారు. తనయుడి భవిష్యత్తును బలి చేయలేకపోతున్నారు. అటు, జనసేనాని దగ్గర తనకు మంచి ఇమేజ్ ఉంది. టీడీపీ సైతం తనను కావాలని అనుకుంటోంది. ఇలా వైసీపీలో ఉంటూ టార్గెట్ అయ్యే బదులు.. గౌరవం ఉన్నచోట గెలుపు కోసం ప్రయత్నిస్తే బెటర్ అనేది మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆలోచనలా తెలుస్తోంది. అయితే, ఇప్పటికిప్పుడు తొందరపడకుండా.. ఎన్నికల వరకూ వేచి చూసి.. టీడీపీ-జనసేన పొత్తు కుదిరితే.. పార్టీ మారేందుకు, పసుపు కండువా కప్పుకునేందుకు ఎంపీ మాగుంట ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారని అంటున్నారు. అదే జరిగితే బలమైన అభ్యర్థి లేని లోటు.. ఒంగోలు వైసీపీకి కోలుకోలేని దెబ్బే అవుతుంది.

## మరో మలుపు తీసుకున్న వివేకా కేసు

కడప, మార్చి 29, మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసు చివరి దశకు చేరుకుంది. అయితే, ఇంకా ఇప్పటికీ, అసలు హంతకులు ఎవరు? అనే విషయంలో కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటు కుటుంబ సభ్యులు, అటు రాజకీయ నాయకులు, అసలు దోషులు అధికారాన్ని అడ్డు పెట్టుకుని తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ నేపధ్యంలో, వైసీపీ రెబెల్ ఎంపీ, రఘురామ కృష్ణరాజు సీబీఐ చీఫ్ సుబోధ్ కుమార్ జైశ్వాల్ కు రాసిన లేఖ సంచలనంగా మారింది. రఘురామ కృష్ణం రాజు, తమ లేఖలో దర్యాప్తును వేగవంతం చేయాలని కోరడంతో పాటుగా, ఈ కేసులో నిందితులు ఒకరైతే వారి వెనుక మాస్టర్ మైండ్' మరొకరు ఉన్నారని పేర్కొన్నారు. అలాగే, ఇంతవరకు సీబీఐ విచారించని వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయి రెడ్డిని కూడా విచారించాలని లేఖలో కోరారు. వివేకానంద రెడ్డి హత్య జరిగిన కొద్దిసేపటికే విజయసాయి రెడ్డి, వివేకానంద రెడ్డి హార్ట్ ఎటాక్'తో చనిపోయారని ప్రకటించిన విషయాన్ని లేఖలో పేర్కొన్నరు. ఈ నేపధ్యంలో విజయసాయి రెడ్డిని విచారించాలని,రఘురామ కృష్ణం రాజు సీబీఐ చీఫ్ కు రాసిన లేఖలో పేర్కొన్నారు. అంతే కాదు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు పరిటాల రవి హత్య కేసు మాదిరిగానే ఇందులో కూడా నిందుతులు, కీలక సాక్ష్యులను హత్య చేసేందుకు కుట్ర జరుగుతోందన్నారు.జైలు లోపలా బయట ఉన్న వారికి రక్షణ కల్పించాలన్నారు. ఈ కేసులో సీబీఐ దర్యాప్తుకు భంగం కలిగించే కుట్ర జరుగుతోందని, రఘురామ కృష్ణం రాజు అనుమానం వ్యక్త పరిచారు. రఘురామ కృష్ణం రాజు తమ లేఖలో, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల రాష్ట్ర శాసనసభలో, వివేకాహత్య కేసులో అనుమానితునిగా విచారణ ఎదుర్కుంటున్న, వైసీపీ ఎంపీ, ముఖ్యమంత్రి కజిన్ బ్రదర్' అవినాష్ రెడ్డికి ఎలాంటిసంబంధం లేదని ప్రకటించారని పేర్కొన్నారు. సీబీఐ విచారణ జరుగుతున్నా సమయంలో ముఖ్యమంత్రి శాసనసభలో ఈ విధమైన ప్రకటన చేయడం సముచితంకాదని, నిబంధనలకు విరుద్ధమని కృష్ణం రాకు లేఖలో పేర్కొన్నారు. అదలా ఉంటే వివేకా హత్య కేసు విచారణ తుది దశకు వచ్చిందని అనుకుంటున్న సమయంలో రఘురామ సీబీఐకి లేఖరాయడం, అందులో విజయసాయిని విచారించాలని కోరడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అంతే కాకుండా ఈ లేఖకు పుర్వరంగంలో ఇటీవల రఘురామరాజు రూ.1,100 కోట్ల ఆర్థిక నేరానికి పాల్పడ్డారంటూ విజయసాయి రెడ్డి సీబీఐకి లేఖరాశారు. ఈ నేపథ్యంలో, ఆ లేఖకు ఈ లేఖ కౌంటర్ అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే, ఇప్పటికే అనేక కోణాల్లో విచారణ జరపడంతో పాటుగా, అనేఅక మంది వాగ్మూలను నమోదు చేసిన సీబీఐ, ఎలా స్పందిస్తుందో వేచి చూడాలని అంటున్నారు.

## పెగడపల్లి రాజన్న ఆలయ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

**ఆలయ కమిటీ ఛైర్మన్ గా భూమాడి గంగారెడ్డి**

ధర్మపురి జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోనిస్వయంభూ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ కమిటీ నూతన పాలకవర్గం ఎన్నికలు ఆలయ ప్రాంగణంలో ఆలయ సభ్యుల సమక్షంలో సోమవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మెరుగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గౌరవ సభ్యుల సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేసి, హాజరైన గౌరవ సభ్యుల ఆమోదంతో ఎన్నికలు నిర్వహించి, నూతన ఆలయ కమిటీ కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులుగా భూమాడి గంగారెడ్డి,గౌరవ అధ్యక్షులుగా జడల వెంకటేశం,ప్రధాన కార్యదర్శిగా బైర పోచమల్లు, ఉపాధ్యక్షులుగా తోడేటి మల్లేష్, ఉయ్యాల రాజశేఖర్, అడిగొప్పుల రమేష్, ఉల్లెందుల రాజశేఖర్, కోశాధికారిగా బొమ్మెన సుధాకర్, సంయుక్త కార్యదర్శిగా మాదారపు కిషన్ రావు, ప్రచార కార్యదర్శులుగా మాసూరి పార్థసారథి, ఉయ్యాల పరుశు రాం, గౌరవ సలహాదారులుగా మూల వెంకట్ రెడ్డి, గంద్ర వెంకట్ రావు, ఒరుగల రాజేశం, కాటం నరసింహారెడ్డి, గంద్ర లక్ష్మణరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న నూతన ఆలయ కమిటీని ఆలయ సభ్యులతో పాటు గ్రామ సర్పంచ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ భూమాడి గంగారెడ్డి మాట్లాడుతూ నూతన కమిటీ సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గా రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆలయ కమిటీ నూతన కార్యవర్గానికి, ఆలయ సభ్యులకు, గ్రామ, మండల ప్రజలకు ఆలయ చైర్మన్ భూమాడి గంగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నూతన కమిటీలో ఆలయ కమిటీ చైర్మన్ గా భూమాడి గంగారెడ్డిని, గౌరవ అధ్యక్షులుగా జడల వెంకటేశంను, సంయుక్త కార్యదర్శిగా మాదారపు కిషన్ రావును, ప్రచార కార్యదర్శిగా మాసూరి పార్థసారథిని, గౌరవ సలహాదారులుగా మూల వెంకటరెడ్డిని కాటం నరసింహారెడ్డిని, గంద్ర వెంకట్రావును, గంద్ర లక్ష్మణరావును, ఒరుగల రాజేశంను రెండవ సారి ఆలయ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీదే అధికారం

**పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి**

మంత్రాలయం రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని చంద్రబాబునాయుడు అఖండ మెజారిటీతో ముఖ్యమంత్రి అవుతారని అదేవిధంగా మంత్రాలయం నియోజకవర్గంలో పాలకుర్తి తిక్కా రెడ్డి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా అఖండ విజయం సాధించి అసెంబ్లీకి వెళ్తారని తెలుగుదేశం సీనియర్ నాయకులు ప్యాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి జోస్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 40వ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం రాఘవేంద్ర సర్కిల్ లో కారణజన్ముడు తెలుగుదేశం పార్టీ స్థాపించిన మహనీయుడు ఆంధ్రప్రదేశ్ తొలి కాంగ్రెసేతర ముఖ్యమంత్రి తెలుగు జాతి ముద్దుబిడ్డ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి నాయకులు అభిమానులు తెలుగు తమ్ముళ్లు ఆనందోత్సవాలు జరుపుతున్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరిన అప్పటినుంచి నలభై సంవత్సరాలుగా ఏ పార్టీలోకి మారకుండా ఒకే ఒక పార్టీ తెలుగుదేశం పార్టీని తెలుగుదేశం జెండాను నమ్ముకొని ఈరోజు వరకు ఎంత మంది నాయకులు పార్టీలు మారినా తాను మాత్రం పార్టీ మారకుండా నిస్వార్థంగా నలభై సంవత్సరాలుగా పార్టీకి సేవలు అందిస్తూ అసలు సిసలైన తెలుగు తమ్ముడిగా తెలుగుదేశం పార్టీకి సేవలందించిన సింగరాజన హళ్ళి ముందరింటి గోపాల్ రెడ్డి గారికి శాలువా పూలమాలలు వేసి శ్రీనివాస్ రెడ్డి టిడిపి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్యాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి రాజగోపాల్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని పార్టీ స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు దాదాపుగా 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీనీ తెలుగుదేశం జెండాను అంటిపెట్టుకుని ఉండి సేవలందించిన గొప్ప తెలుగు ధేశం పార్టీ అభిమాని అని గోపాల్ రెడ్డి సేవలను కొనియాడారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సందర్భంగా పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ 1982 మార్చి 29న ఆవిర్భవించి రాష్ట్ర దేశ రాజకీయల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి బడుగు బలహీన వర్గాలకు నిత్య అవసరం అయిన కూడు,,గుడ్డ,నీడ అనే మూడు నినాదాలతో తెలుగు నేలపై తెలుగు ప్రజల సమక్షంలో తెలుగు జాతి యుగ పురుషుడు స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు చేతుల మీదగా పురుడు పోసుకుంది తెలుగుదేశం పార్టీ ఈ సందర్భంగా 40 ఏళ్ళ ఆవిర్భావ మహోత్సవాన్ని తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నుండి రాఘవేంద్ర సర్కిల్ వరకు భారీగా ర్యాలీ వెళ్లి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే ప్రతి పసుపు సైనికుడు తమ తమ స్వగ్రామంలో తెలుగుదేశం పార్టీ పసుపు జెండాను సగర్వంగా ఆవిష్కరించి పండుగలా పార్టీ ఆవిర్భావ వెడుకలుచేసుకున్నారు. తెలుగుదేశం పార్టి 4 దశాబ్దాలుగా తమ భుజాల మీద మోస్తున్న కార్యకర్తలకు, తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులకు,నాయకులకు,అన్న స్వర్గీయ ఎన్టీఆర్ అభిమానులకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు సీనియర్ టిడిపి నాయకులు గోపాల్ రెడ్డి మాలపల్లి వెంకటేశ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పూజారి గోపాల్ స్వామి, బూదూరు మల్లికార్జున రెడ్డి విజయ్ రామిరెడ్డి,సూగూరు బాస్కర్ రెడ్డి ,సూగూరు గోపాల్ యేభు, వేకల నరసింహులు, గోపాల్ రెడ్డి, చావిడి వెంకటేష్,చిలకలడోన హనుమంతు, ఎల్లారెడ్డి, వగరూరు రామిరెడ్డి, అబ్దుల్, తిమ్మాపురం కేషన్న,చెట్నిపల్లి తిక్కస్వామి, లక్షయ్య, రవి, రచ్చమర్రి నరసింహులు, శ్రీనివాసులు, వీరేశ్, ఉసేని,రామయ్య, ఎర్రన్న, రఘు, వీరన్న గౌడ్, రామంజి, చిన్నరెడ్డి, మజ్జిగ వీరేశ్, బంగారయ్య, మాలపల్లి లక్షమయ్య, చంద్ర,సుంకేసుల రోగప్ప, దేవదాసు, పరమన్ దొడ్డి కేశవ నాయక్, ఐటీడీపీ బృందం సభ్యులు సల్మాన్ రాజ్, చిదానంద, నాగేష్, లింగప్ప, శంకర్ నాయక్, మరియు కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.


## జేఏసీ ర్యాలీ...

విశాఖపట్నం ప్రభుత్వ రంగ సంస్థల రక్షణకై రెండు రోజులపాటు జరిగిన అఖిలభారత సమ్మెలో భాగంగా అఖిలపక్ష కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు ఆధ్వర్యం లో విశాఖ నగరంలో భారీ ర్యాలీ జరిగింది. రైల్వే డిఆర్ఎం కార్యాల యం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు జరిగిన ర్యాలీలో పెద్ద ఎత్తున కార్మి కులు పాల్గొని కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు కార్యదర్శి కుమార్ మాట్లా డుతూ ప్రధాని నరేంద్ర మోడీ అనుసరి స్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు ఆపాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాల ని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ తో కూడిన సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ రెండు రోజుల పాటు జరిగిన అఖిల భారత సమ్మె లో దాదాపు 30 కోట్ల మంది పైచిలుకు కార్మికులు పాల్గొన్నా రని తెలిపారు.

## అగ్నిప్రమాదంలో ఎనిమిది పూరిళ్లు దగ్ధం

గుంటూరు గుంటూరు జిల్లా ఈపూరు మండలంలోని కొచ్చర్ల తండా లో దాదాపు 8 పూరిల్లులు దగ్ధం అయ్యాయి. మంగళవారం ఉదయం 6 గంటలకు కరెంటు సర్క్యూట్ తో మంటలు చేలరేగాయి. సమాచారం ఇచ్చిన కూడా అగ్ని మాపాక వాహనం గంట ఆలస్యంగా వెళ్ళటంతో మరో రెండు ఇళ్లు దగ్ధం అయ్యాయి. సోమవారం నాడు బాధితులు మిరపకాయలు అమ్ముకుంటే వచ్చిన నగదు కుడా మంటల్లో అహుతయ్యాయి. ధనలక్ష్మి భాయ్ ఇంట్లో 6 లక్షలు, 3 సవరలు బంగారం, బాలాజీ నాయక్ ఇంట్లో దాదాపు 1 లక్ష రూపాయల నగదు, భర్మ నాయక్ ఇంట్లో దాదాపు 3 లక్షల నగదు, సాంబాబు నాయక్ ఇంట్లో 2 లక్షల నగదు, మన్నేపల్లి నాయక్ ఇంట్లో ఓ ద్విచక్ర వాహనం దగ్ధం అయ్యాయి. అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని బాధితులు తెలిపారు.!!

## 40 డిగ్రీలు దాటేసిన టెంపరేచర్



హైదరాబాద్, మార్చి 29, తెలుగు రాష్ట్రాల్లో రోజురోజుకీ వడ గాల్పులు తీవ్రమవుతున్నాయి. మార్చి నెల కూడా ముగియక ముందే ఎండలు దంచి కొడుతున్నాయి. ఇప్పుడే ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలలో మైండ్ బ్లాక్ అవుతుందా..? భగభగ మండే ఎండలకు ఏమైపోతామోనన్న టెన్షన్ తెలుగు రాష్ట్రాల్లో క్రియేట్ అవుతోంది. ఎస్..తెలుగు రాష్ట్రాల్లో హీట్‌వేవ్ అంతకంతకూ పెరుగుతోంది. మార్చి నెల చివరివారంలో పగటి ఉష్ణోగ్రతలలో మార్పు కనిపిస్తోంది. ఈ సమ్మర్‌లో మాడు పగలడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటివరకు కాస్త శాంతంగా కనిపించిన సూర్యుడు.. మళ్లీ ఫామ్‌లోకి వస్తున్నాడు. తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత బాగా పెరిగింది. ముఖ్యంగా తెలంగాణలో పదేళ్ల రికార్డు బద్దలైంది. ఆదిలాబాద్ జిల్లా చాప్రాలలో 43 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.మరో నాలుగైదు రోజుల్లో తెలంగాణలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. మార్చి నెలాఖరుకే 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఓ వైపు ఎండ, మరోవైపు ఉక్కపోతతో జనాలు అల్లాడిపోతున్నారు. అటు ఏపీ విషయానికి వస్తే.. అక్కడ సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. విజయనగరంలో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని వెదర్ రిపోర్ట్ చెప్తోంది. మిగతా జిల్లాలోనూ అదే పరిస్థితి ఉంటాయని తెలిపింది. మధ్యాహ్న సమయంలో ఇళ్ల నుంచి బయటకు వచ్చేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వడగాల్పుల ప్రభావం పెరిగే అవకాశం ఉందంటున్నారు. అటు విజయవాడలోనూ ఎండలు దంచికొడుతున్నాయి. ఇప్పటికే 40 డిగ్రీలు దాటేశాయి. మధ్యాహ్నం సమయానికి రోడ్లపై జనం రద్దీ తగ్గుతోంది.

## అచంటలో టీడీపీ వేడుకలు

ఏలూరు పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ 40వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు టిడిపి పార్టీ శ్రేణులు..తెలుగు దేశం పార్టీ జెండా ఆవిష్కరించి, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు మాజీ మంత్రి పితాని తనయుడు వెంకట్ మరియు టిడిపి నియోజకవర్గ టిడిపి కార్యకర్తలు, అభిమానులు, నాయకులు ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 250 బైకులతో టిడిపి కార్యకర్తలు, అభిమానులు, నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.. ఆచంట జడ్పిటిసి సురేష్ బాబు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు 1982 మార్చి 28 న స్థాపించి నేటికి 40 సంవత్సరాలు పూర్తి కావస్తుందని తొమ్మిది నెలల అనాది కాలం లోనే ముఖ్యమంత్రి పీఠం దక్కించుకున్నా ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావు దాని కొనియాడారు.. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని పెంపొందించడానికి విశేష కృషి చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా ప్రజల్లో తనకంటూ ఒక మార్కు సంపాదించుకున్న వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు

## బీచ్ రోడ్డు లో టిడిపి వేడుకలు

విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ 40 వసంతాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బీచ్ రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. విశాఖ అర్బన్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, శ్రీ భరత్, గండి బాబ్జి తదితర నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచంలోని తెలుగువారికి మరువ లేని రోజు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం అని అన్నారు. సమాజమే దేవాలయం, ప్రతి పేదవాడు దేవుడు అనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం అని గుర్తు చేశారు. తెలుగు వాడి ఆత్మ గౌరవం పెంచే విధంగా తెలుగుదేశం పార్టీ ముందుకు వెళుతుందని అన్నారు. అనంతరం శ్రీ భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రిమినల్ గవర్నమెంట్ నడుస్తోందని, ఈ సమయంలో ప్రజలకు తెలుగుదేశం పార్టీ అండాదండా ఉండాలని , ఆ దిశగా రానున్న రెండేళ్లు తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం పోరాడుతుందని తెలిపారు. వేడుకల్లో భాగంగా తెలుగు మహిళలు ఆర్కే బీచ్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద కోలాటాలు ఆడారు.

## అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ

శ్రీశైలం చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 19 న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది.అమ్మవారికి సాత్వికబలి నిర్వహించేందుకు కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితి. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం,కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం రోజున (29.03.2022) అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ

మండపంలో కొబ్బరికాయలను రాశిగా -పోసి పసుపు, కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి. ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్. లవన్న, తదితర దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాలను ప్రారంభించిన మంత్రి రంగనాథరాజు

ఆచంట పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గంలో భట్లమగుటూరు,పెనుగొండ, సిద్దాంతంలో సుమారు 87 లక్షల వ్యయంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయలను,రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు ..గృహనిర్మాణ శాఖ మంత్రి రంగనాథరాజు ..ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ సి పి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికారులు పాల్గోన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 40 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రాజమహేంద్రవరం తెలుగుదేశం పార్టీ 40 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో మూడవ డివిజన్ ఇంచార్జ్ కుడిపూడి సత్తిబాబు, జక్కంపూడి అర్జున్, గుమ్మనమేని శ్రీను ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు ఆదిరెడ్డి వాసు, యర్రా వేణుగోపాల్ రాయుడు హాజరై దివంగత నేత ఎన్టీఆర్ ఆశయాలను, సిద్ధాంతాలను పాటిస్తూ టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశంలో త్వరలో అధికారంలోకి వస్తామని, వైసిపి అరాచక పాలనలో బాధపడిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## కోల్ నాలా నిర్మాణ పనులను పరిశీలించిన జిహెచ్ఎంసి మేయర్, ఎమ్మెల్యే

హైదరాబాద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని ఎన్.సి.ఎల్. కాలనీలో కోల్ నాలా అభివృద్ధి పనులను జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గారు, జోనల్ కమిషనర్ మమత గారు, అధికారులతో కలిసి ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ గారు పరిశీలించారు. అనంతరం కాలనీలో పర్యటించారు. నాలా నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులను మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి గారు, ఎమ్మెల్యే కేపి వివేకానంద్ గారు ఆదేశించారు. వర్షాకాలంలో వరదల వల్ల ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని నాలా నిర్మాణానికి ఉన్న అడ్డంకులు తొలగేలా వర్షాకాలం ఆరంభానికి ముందే మే నెల చివరి వరకు పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మంగతాయారు, ఎస్.ఎన్.డీ.పీ సీఈ వసంత, ఎస్ఈ ఆనంద్, డిఈ నరేందర్, ఈఈ కృష్ణ చైతన్య, ఏఈ రామారావు మరియు విడిబి ఏజెన్సీ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుమల, మార్చి 29 తిరుమల శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 2న శుభకృత్ నామ సంవత్సర ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయంలో ఉదయం 6 నుండి 11 గంటల వరకు శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ప్రసాదాల పోటు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పుతోపాటు పూజాసామగ్రిని శుద్ధి చేశారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి వేశారు. శుద్ధి పూర్తి అయిన అనంతరం నామకోపు, శ్రీ చూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆ తరువాత భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు.

# పార్టీ కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

## తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ నాయుడు



కౌతాళం ( విభారె) ;సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని నమ్మే ప్రతి పేదవాడికి కూడు, గూడు ,గుడ్డ, అనే నినాదంతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు స్త్రీ సమానత్వం మహిళ ఢిల్లీలో బందీ అయిన తెలుగు వాడి ఆత్మ గౌరవం ఆత్మవిశ్వాసానికి ప్రతికగా నిలిచిన తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29 స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించబడిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం 40 40 సంవత్సరాలు పూర్తిచేసుకున్న శుభ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం జెండా ఎగురవేసి నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు దివాకరరెడ్డి, ఉలిగయ్య, చెన్న బసప్ప, వెంకటపతి రాజు, చంద్ర శేఖర్ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీలో మేము ఉన్నందుకు చాలా గర్వంగా ఉందని ఆనాటి నుండి ఈనాటి వరకు సంక్షేమ కార్యక్రమాలు బడుగు బలహీన వర్గాల కోసం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీని కొనియాడారు. ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీకి కృషిచేయాలని రాబోయే ఎన్నికల్లో 2024 భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆవిర్భావ వేడుకలు సందర్భంగా పురవీధుల్లో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ అమర్ రహే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గం తెలుగు యువత కార్యదర్శులు దివాకర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చేన్న బసప్ప సీనియర్ నాయకులు ఉలిగయ్య రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు ఆడివప్ప గౌడ్రైతు సంఘము జిల్లా ఉపాధ్యక్షులు వెంకటపతిరాజు రహిమాన్, వీరేష్, రామలింగ ,డాక్టర్ రాజనందు, మంజు, కాశీ చిన్న వెంకటేశ్వర్లు మరియు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలి వచ్చి వేడుకలను ఘనవిజయం చేశారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

డోన్ ( విభారె), :బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు, స్థానిక కొత్తపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో డిప్యుటేషన్ పై పనిచేస్తున్న యస్ యస్ ఉపాధ్యాయుడు జగన్ కు, (మంత్రాలయం,)పి ఈ టీ వెంకటరముడుకు (గూడూరు) బదిలీ పై వెళుతున్న సందర్భంగాపాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు గంగిరెడ్డి అధ్యక్షత వహించగాఆ ఇద్దరినీ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో లో పాఠశాల ఉపాధ్యాయులు పి లోకానాథ్ రెడ్డి, నాగయ్య గుప్తా, నారాయణ, నాగ లక్ష్మమ్మ,ప్రశాంతి,, పుష్పలత,, రజనీకాంత్,సుధాకర్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు



# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

## భూమ బ్రహ్మానందరెడ్డి మాజీ ఎమ్మెల్యే

నంద్యాల( విభారె) :- నంద్యాల పట్టణంలో మంగళవారం నాడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తోనే ప్రపంచంలో ని తెలుగువాళ్లకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మ నందరెడ్డి స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ 40 వసంతాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నంద్యాల పట్టణంలో భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక పద్మావతి నగర్ నుంచి ,మునిసిపల్ కార్యాలయం,సంజీవనగర్ గేట్ మీదుగా శ్రీనివాస సెంటర్ లోని ఎన్టీఆర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎన్టీఆర్ కు నివాళులు అర్పించారు. భూమా మాట్లాడుతూ ఎన్టీఆర్ కూడు గూడు గుడ్డ నినాదంతో ఎంతో మంది పేదలకు ఆపన్న హస్తం అందించారన్నారు.ఎంతోమంది బడుగు బలహీన వర్గాలకు రాజకీయ భిక్ష పెట్టారన్నారు.అన్న స్థాపించిన పసుపు జెండా నీడలోనే తన తండ్రి భూమా వీర శేఖర్ రెడ్డి .రా జకీయ రంగ ప్రవేశం చేసి ఎం ఎల్ ఏ గా ప్రజలకు సేవాలందించారని,,అలాగే తన తండ్రికి ప్రాణ స్నేహితుడైన మాజీ మంత్రి ఫారూఖ్ కూడా తెలుగుదేశం జండాతోనే రాజకీయ రంగప్రవేశం చేసి నేటికి 40 వసంతాలు పూర్తిచేసారన్నారు..తాను కూడా టిడిపి జండా అండతో తొలిసారిగా రాజకీయ రంగ ప్రవేశం చేసి నంద్యాల ఎం ఎల్ ఏ గా సేవాలందించానన్నారు.. బాబాయ్ భూమా నాగిరెడ్డి,మాజీ మంత్రి ఫారూఖ్ హయాంలోనే నంద్యాల అభివృద్ధి



జరిగిందన్నారు..తర్వాత తన హయాంలో రోడ్ల విస్తరణ పదివేల ఇళ్ళు అందించామని అన్నారు.. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడేళ్ల లో ఆంధ్రప్రదేశ్ సర్వనాశనం ఆయిందన్నారు..నంద్యాల్లో ఉన్న నేతలు నాడు కాంగ్రెస్ లో వున్నప్పుడు కానీ నేడు వైసీపీ లో ఉన్న 3 ఏళ్లలో నంద్యాల కు చేసిన శాశ్వత పనులు ఏంటో చెప్పాలని భూమా ప్రశ్నించారు... రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుకి మద్దతునిచ్చి తిరిగి ముఖ్యమంత్రి ని చేసేందుకు ప్రతి కార్యకర్త అన్న ఎన్టీఆర్ సాక్షిగా కృషి చేయాలని భూమా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్,పట్టణ అధ్యక్షుడు కలీల్,మాజీ కౌన్సిలర్లు,కౌన్సిలర్ లు తెలుగుదేశం నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకోము.

నందికొట్కూరు ( విభారె) ఎఐసీసీటీయూదేశవ్యాప్త సమ్మెలో భాగంగా కర్నూలు జిల్లా నందికొట్కూరు తాలూకా పాములపాడు మండల కేంద్రంలో కేజీ రోడ్డు పై సీపీఐ(ఎం ఎల్) లిబరేషన్ పార్టీ మరియు ఏఐసీసీటీయూ ఆధ్వర్యంలో సమ్మె విజయవంతంగా జరిగింది.ఈ సమ్మె లో లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు ఏఐసీసీటీయూ జిల్లా నాయకులు గోపాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమోడీ ప్రభుత్వం కార్మికులకి రోజుకి 176 రూపాయలు చొప్పున నెలకు ఐదు వేలు జాతీయ కనీస వేతనాన్ని తీసుకువచ్చి 40 కోట్ల మంది కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తుందని, కార్పొరేట్లకు అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగా 4 లేబర్ కోడ్లు తీసుకువచ్చి కార్మికులను నయా బానిసలుగా మార్చి కార్పొరేట్ల లాభాలకు గ్యారంటీ ఇస్తుందని ఆక్షేపించారు. అంతర్జాతీయ సంక్షోభాలు భారత దేశంపై పడకుండా దేశీయ ఆర్థిక రంగానికి వెన్నుదన్నుగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా అంబాని, ఆదాని, కార్పొరేట్ కంపెనీలకు రైల్వే, విమనయానం, పోర్టులు, బ్యాంకులను, ఇన్సూరెన్స్, రోదసీ రంగం, దేశీయ మౌలిక సదుపాయాలను మోనిటైజేషన్ పేరుతో అప్పగిస్తూ స్వామి భక్తిని




మోడీ ప్రభుత్వం ప్రదర్శిస్తుందని, ఇటీవల జరిగిన 5 రాష్ట్రాల ఎన్నికల అనంతరం పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసరాలు, సాధారణ మందుల ధరలను పెంచుతూ సమన్యులపై మోయలేని భారాలు మోపుతుందని విమర్శించారు. దేశంలో వేలకోట్లు ఆస్తులు కలిగిన సంపన్నులపై అధిక పన్నులు వేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించాలని డిమాండ్ చేశారు. మూసివేసిన పరిశ్రమలను తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అంగన్వాడి ఆశా మధ్యాహ్న భోజనం కార్మికులను స్కీమ్ వర్కర్ల అందరినీ రెగ్యులర్ చేయాలని ఆదయపుపన్ను పరిధిలో లేని పేదలకు నెలకు 7500 /- ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి స్వామిదాసు. నాగార్జున. మహిళ సంఘం జిల్లా నాయకురాలు బీబీ,మాలంబి,శాంతమ్మ సీపీఐ (ఎం ఎల్) లిబరేషన్ పార్టీ మండల కార్యదర్శి ఈ.మధు మండల నాయకులు మదార్స నాగస్వామి,తిరుపతయ్య, చిన్న సవారీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలు కూల్చివేత

బద్వేలు ఉదయం ప్రతినిధిబద్వేలులో అక్రమ నిర్మాణాలపై కొరడా విప్పుతున్న రెవెన్యూ అధికారులు..గోపవరం మండల పరిధిలోని మార్తోమానగర్ లో 977/3 సర్వేనెంబర్ లో ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు..ఆర్డిఓ ఆకుల వెంకటరమణ ఆదేశాల మేరకు వాటిని తొలగించిన గోపవరం తాసిల్దార్ రమణ రెడ్డి ప్రభుత్వ స్థలాల్లో ఎవరు అక్రమంగా నిర్మాణాలు చేయకూడదని..అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము రెవెన్యూ అధికారులు హెచ్చరికలు జారిబద్వేలులో అక్రమ నిర్మాణాలపై కొరడా విప్పుతున్న రెవెన్యూ అధికారులు..గోపవరం మండల పరిధిలోని మార్తోమానగర్ లో 977/3 సర్వేనెంబర్ లో ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు..ఆర్డిఓ ఆకుల వెంకటరమణ ఆదేశాల మేరకు వాటిని తొలగించిన గోపవరం తాసిల్దార్ రమణ రెడ్డి ప్రభుత్వ స్థలాల్లో ఎవరు అక్రమంగా నిర్మాణాలు చేయకూడదని..అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము రెవెన్యూ అధికారులు హెచ్చరికలు జారి

# ఎన్టీఆర్ ఖాతాలో అన్ బ్రేకబుల్ రికార్డ్



ఎన్టీఆర్ ఖాతాలో అన్ బ్రేకబుల్ రికార్డ్ నమోదైంది. దీంతో అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే.. యంగ్ టైగర్ ఎన్టీఆర్ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తొలి సారి కలిసి నటించిన చిత్రం 'ఆర్ ఆర్ ఆర్'. దర్శక ధీరుడు రాజమౌళి అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కించిన ఈ చిత్రం గత కొంత కాలంగా వరుసగా వాయిదా పడుతూ ఎట్టకేలకు మార్చి 25న శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకొచ్చింది.రిలీజ్ రోజు ఫస్ట్ షో నుంచే ఈ మూవీ యునానిమస్ గా బ్లాక్ బస్టర్ హిట్ టాక్ ని సొంతం చేసుకుంది. ఈ మూవీ ఎప్పుడెప్పుడు విడుదలవుతుందా? అని ఎన్టీఆర్ ఫ్యాన్స్ దాదాపు మూడున్నరేళ్లుగా ఎదురుచూస్తున్నారు. వారి ఎదురు చూపులకు తెరదించుతూ ఈ మూవీ ఎట్టకేలకు థియేటర్లలోకి వచ్చేసింది. అయితే ఈ మూవీతో ఎన్టీఆర్ తాజాగా అన్ బ్రేకబుల్ రికార్డ్ ని సొంతం చేసుకున్నారు. డబుల్ హ్యాట్రిక్ హిట్ లని అందించిన హీరోగా సరికొత్త రికార్డుని తన ఖాతాలో వేసుకున్నారు.మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ తో ఎన్టీఆర్ 'అరవింద సమేత' చిత్రం చేసిన విషయం తెలిసిందే. త్రివిక్రమ్ - ఎన్టీఆర్ ల తొలి కాంబినేషన్ లో వచ్చిన ఈ మూవీ సంచలన విజయాన్ని సాధించింది. ఈ మూవీ తరువాత ఎన్టీఆర్ నటించిన చిత్రం థియేటర్లలోకి వచ్చి దాదాపు మూడున్నరేళ్లవుతోంది. ఇన్నేళ్ల విరామం తరువాత వచ్చిన 'ఆర్ ఆర్ ఆర్' ఎన్టీఆర్ కు డబుల్ హ్యాట్రిక్ హిట్ ని అందించి అరుదైన రికార్డ్ ని నెలకొల్పింది.2015 లో పూరి జగన్నాథ్ తెరకెక్కించిన 'టెంపర్' మూవీతో మళ్లీ ట్రాక్ లోకి వచ్చారు ఎన్టీఆర్. ఈ చిత్రం సూపర్ హిట్ గా నిలిచి మంచి పేరు తెచ్చిపెట్టింది. స్టైలిష్ పాత్రలో నటించిన 'నాన్నకు ప్రేమతో' బ్లాక్ బస్టర్ హిట్ అయింది. సుకుమార్ డైరెక్ట్ చేసిన ఈ చిత్రం ఎన్టీఆర్ లోని స్టైలిష్ యాంగిల్ ని పరిచయం చేసింది. ఈ మూవీ 2016లో వచ్చింది. ఇదే ఏడాది కొరటాల శివ డైరెక్ట్ చేసిన 'జనతా గ్యారేజ్'లో నటించారు ఎన్టీఆర్.బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ ఏ స్థాయి సంచలనాలు సృష్టించిందో అందరికి తెలిసిందే. ఈ మూవీతో ఎన్టీఆర్ హ్యాట్రిక్ హిట్ ని తన ఖాతాలో వేసుకున్నారు. ఇక 2017లో దర్శకుడు బాబితో చేసిన 'జై లవకుశ' కూడా బారీ విజయాన్ని అందించింది. ఇది వరుసగా ఎన్టీఆర్ కు దక్కిన నాలుగవ విజయం. ఆ వెంటనే 2018లో మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ తెరకెక్కించిన 'అరవింద సమేత' విడుదలైంది. సీమ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం ఎన్టీఆర్ విజయాల పరంపరని కొనసాగించి వరుసగా ఐదవ విజయాన్ని అందించింది.ఇక దాదాపు మూడున్నరేళ్ల విరామం తరువాత విడుదలై ట్రిపుల్ ఆర్ తో ఆరవ విజయ్ అంటే డబుల్ హ్యాట్రిక్ అన్నమాట. ఇలా వరుసగా ఆరు సూపర్ హిట్ బ్లాక్ బస్టర్లతో ఎన్టీఆర్ హ్యాట్రిక్ హిట్ అని సొంతం చేసుకున్న హీరోగా రికార్డుని సొంతం చేసుకోవడం విశేషం.


# ప్రభాస్ కోసం 'ఆర్ ఆర్ ఆర్' స్పెషల్ షో!



ప్రభాస్ - రాజమౌళి మధ్య ఉన్న అనుబంధాన్ని గురించి ప్రత్యేకంగా చెప్పుకోవలసిన పనిలేదు. రాజమౌళి పై ప్రభాస్ కి విపరీతమైన అభిమానం .. అంతకు మించిన నమ్మకం ఉన్నాయి. అందువల్లనే 'బాహుబలి' .. 'బాహుబలి 2' సినిమాల సమయంలో ప్రభాస్ మరే సినిమా చేయలేదు. నిజానికి ఈ రెండు సినిమాల సమయంలో ఆయన తక్కువలో తక్కువగా ఓ అరడజను భారీ బడ్జెట్ సినిమాలు చేయవచ్చు. కానీ ఆయన అలాంటి సినిమాలు వదులుకుని రాజమౌళి కూడా ఉన్నాడు.

ఆ సినిమాల రిలీజ్ వరకూ ఆయన మరే ప్రాజెక్టు వైపు కన్నెత్తి చూడలేదు.అలాంటి ప్రభాస్ చేసిన 'రాధేశ్యామ్' .. ' రాజమౌళి చేసిన 'ఆర్ ఆర్ ఆర్' ఒకే నెలలో విడుదలయ్యాయి. 'రాధేశ్యామ్' సినిమా రిలీజ్ సమయంలో ఆ సినిమాకి సంబంధించిన ప్రమోషన్స్ లో భాగంగా ప్రభాస్ ను రాజమౌళి ఇంటర్వ్యూ చేశారు.ఆ సినిమా ప్రమోషన్స్ లో ఈ ఇంటర్వ్యూ హైలైట్ అయింది. అయితే 'రాధేశ్యామ్' విషయంలో కథ హీరో హీరోయిన్ల మధ్య మాత్రమే తిరిగింది. మిగతా పాత్రలకి సంబంధించిన విషయాలను ఎంతమాత్రం పట్టించుకోవడం జరగలేదు. దాంతో ఆ పాత్రలన్నీ బలహీనపడి తేలిపోయాయి. భారీ ఓపెనింగ్స్ వచ్చినప్పటికీ థియేటర్ నుంచి బయటికి వచ్చిన టాక్ ఆ సినిమాను ఎక్కువ రోజులు నిలబెట్టలేకపోయింది. ప్రభాస్ అభిమానులకు నిజంగానే ఇది నిరాశను కలిగించే విషయం. ఇక 'ఆర్ ఆర్ ఆర్' సినిమా నిన్ననే థియేటర్లకు వచ్చింది. చరిత్రను టచ్ చేస్తూ .. కాల్పనికతను జోడిస్తూ రాజమౌళి తెరకెక్కించిన ఈ సినిమా తొలి ఆటతోనే హిట్ టాక్ తెచ్చుకుంది. ఎన్టీఆర్ - చరణ్ పాత్రలను ఆయన మలిచిన తీరుకు ప్రశంసలు దక్కుతున్నాయి.ఈ సినిమా చూసిన ఇండస్ట్రీలోని చాలామంది ప్రముఖులు ఈ సినిమా టీమ్ కి అభినందనలు తెలియజేస్తున్నారు. అంతా కూడా ప్రభాస్ అభిప్రాయం కోసం ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. అయితే ఇంతవరకూ ఆయన ఈ సినిమాపై మాట్లాడలేదు. అందుకు కారణం ఆయన ఈ సినిమాను ఇంకా చూడకపోవడమేనని చెబుతున్నారు.ఈ నేపథ్యంలో రాజమౌళి ఆయనకి సోమవారం రోజున స్పెషల్ వేయిస్తున్నట్టు సమాచారం. ఎన్టీఆర్ - చరణ్ .. రాజమౌళితో కలిసి ప్రభాస్ ఈ సినిమా చూడనున్నాడని అంటున్నారు.

# 'జెర్సీ' మేకర్ తో చరణ్ హై ఓల్టేజ్ యాక్షన్?





మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా 'జెర్సీ' దర్శకుడు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియా చిత్రం 'ఆర్ ఆర్ ఆర్' సెట్స్ లో ఉండగానే ఇద్దరి మధ్య ఒప్పందం జరిగింది. 'జెర్సీ' మేకింగ్..సక్సెస్ చూసి చరణ్ అవకాశం కల్పించారు. వాస్తవానికి ఈ సినిమా ఇప్పటికే ప్రారంభం కావాలి. అనూహ్యంగా శంకర్ రంగంలోకి దిగడంతో చరణ్ ఆ ప్రాజెక్ట్ పై బిజీ కావాల్సి వచ్చింది.ఇప్పటికే రెండు షెడ్యూళ్ల షూటింగ్ కూడా పూర్తయింది. శుక్రవారమే 'ఆర్ ఆర్ ఆర్' కూడా రిలీజ్ అయింది. సినిమా అనుకున్నట్లుగానే సక్సెస్ దిశగా పయనిస్తుంది. దీంతో చరణ్ హ్యాపీ. ఈనేపథ్యంలో గౌమత్ ప్రాజెక్ట్ కి సంబంధించి అప్ డేట్స్ బయటకు వస్తున్నాయి. ఇప్పటికే ఈ సినిమా స్పోర్ట్స్ నేపథ్యంతో సాగుతుందని మీడియాలో కథనాలొచ్చాయి. చరణ ని డిఫరెంట్ పాత్రలో చూపిస్తున్నట్లు ప్రచారం సాగింది.తాజాగా ఇది క్రీడా నేపథ్యం కాదని..మెగా పవర్ స్టార్ మాస్ ఇమేజ్ నేపథ్యంలో హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కించనున్నట్లు సోర్సెస్ చెబుతున్నాయి. డిఫరెంట్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రంగా మలుస్తున్నట్లు టాక్ వినిపిస్తుంది. యాక్షన్ చిత్రమే అయినా గౌతమ్ మార్క్ కచ్చితంగా ఉంటుందని చెప్పొచ్చు. రొటీన్ యాక్షన్ చిత్రాలకు భిన్నంగా చరణ్ సినిమా ఉంటుందని గెస్ చేయొచ్చు.ప్రతీ సినిమాకి వేరియేషన్ చూపించడం గౌతమ్ ప్రత్యేకత. తొలి సినిమా 'మళ్లీ రావా'ని పూర్తి లవ్ స్టోరీ నేపథ్యంలో తెరకెక్కించి సక్సెస్ అందుకున్నారు. అటుపై 'జెర్సీ'లో క్రీడా నేపథ్యాన్ని హైలైట్ చేసారు. అందులో అద్భుతమైన ఎమోషన్ ని పండించారు. ఆ రెండు సక్సెస్ లు అతన్ని బాలీవుడ్ వరకూ తీసుకెళ్లాయి. ఇప్పుడు చరణ్ పిలిచి ఛాన్స్ ఇచ్చే వరకరూ వచ్చింది. కాబట్టి చరణ్ నమ్మకాన్ని గౌతమ్ నిలబెట్టాల్సిన బాధ్యత ఉంది. చరణ్ సినిమా యాక్షన్ ఎంటర్ టైనర్ అయినా యూనిక్ పాయింట్ తోనే కథ సాగుతుందని అభిమానులు గెస్ చేస్తున్నారు. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి బాలీవుడ్ 'జెర్సీ' రిలీజ్ పనుల్లో ఉన్నారు. ఏప్రిల్ 14న చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఇందులో షాహిద్ కపూర్ నాని పాత్రలో నటించిన సంగతి తెలిసిందే. అలాగే అల్లు అరవింద్ బాలీవుడ్ లో ఈ చిత్రాన్ని నిర్మించడం విశేషం.

# హెడ్ టూ హెడ్ రికార్డ్స్ ఎలా ఉన్నాయంటే..!



ఐపీఎల్ 2022 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఇవాళ (మార్చి 29) తమ తొలి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుంది. రాత్రి 7:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ మ్యాచ్‌కు పుణేలోని మహారాష్ట్ర క్రికెట్ స్టేడియం వేదిక కానుంది. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ ఎన్నడూ లేనంత బలంగా కనిపిస్తుండగా.. ఇందు భిన్నంగా ఎస్ఆర్‌హెచ్ చాలా బలహీనంగా, ఏమాత్రం అంచనాలు లేకుండా బరిలోకి దిగనుంది. గత రికార్డులను పరిశీలిస్తే.. ఇరు జట్లు ఎదురెదురుపడిన 15 సందర్భాల్లో ఆరెంజ్ ఆర్మీ ఎనిమిది సార్లు, గులాబీ దళం ఏడు మ్యాచ్‌ల్లో విజయాలు నమోదు చేశాయి. ఇరు జట్ల బలాబలాల విషయానికొస్తే.. సంజూ శాంసన్ నేతృత్వంలోని ఆర్ఆర్ జోస్ బట్లర్, దేవ్‌దత్ పడిక్కల్, యుజ్వేంద్ర చహల్, ట్రెంట్ బౌల్ట్, షిమ్రోన్ హెట్మెయిర్, రవిచంద్రన్ అశ్విన్, జిమ్మీ నీషమ్, రస్సీ డస్సెన్, రియాన్ పరాగ్, నాథన్ కౌల్టర్ నీల్, ప్రసిద్ధ్ కృష్ణ, నవదీప్ సైనీ, యశస్వి జైస్వాల్, ఓబెద్ మెక్‌కాయ్ లాంటి దేశీ, విదేశీ స్టార్లతో కళకళలాడుతుండగా.. కేన్ విలియమ్సన్ సారథ్యంలోని ఎస్ఆర్‌హెచ్ నికోలస్ పూరన్, భువనేశ్వర్ కుమార్, వాషింగ్టన్ సుందర్, ఉమ్రాన్ మాలిక్, అబ్దుల్ సమద్, టి నటరాజన్, మార్కో జన్సెన్, ఎయిడెన్ మార్క్రమ్, రొమారియో షెపర్డ్ లాంటి ఆటగాళ్లపై భారీ అంచనాలతో బరిలోకి దిగుతుంది.

తుది జట్లు (అంచనా):సన్‌రైజర్స్ హైదరాబాద్: అభిషేక్ శర్మ, కేన్ విలియమ్సన్ (కెప్టెన్), రాహుల్ త్రిపాఠి, ఎయిడెన్ మార్క్రమ్, నికోలస్ పూరన్ (వికెట్ కీపర్), అబ్దుల్ సమద్, వాషింగ్టన్ సుందర్, రొమారియో షెపర్డ్, భువనేశ్వర్ కుమార్, టి నటరాజన్, ఉమ్రాన్ మలిక్.

రాజస్థాన్ రాయల్స్: జోస్ బట్లర్, యశస్వి జైస్వాల్, దేవ్‌దత్ పడిక్కల్, సంజు శాంసన్ (కెప్టెన్), షిమ్రోన్ హెట్మెయిర్, రియాన్ పరాగ్, నాథన్ కౌల్టర్‌నీల్, రవిచంద్రన్ అశ్విన్, ట్రెంట్ బౌల్ట్, ప్రసిద్ధ్ కృష్ణ, యుజ్వేంద్ర చహల్.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**